www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -191 సోమవారం13 అక్టోబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/-
Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## జేడీయూ, బీజేపీ చెరో 101 స్థానాల్లో పోటీ

బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు కుదిరిన ఎన్‌డీఏ సీట్లు పంపకం

ఎల్‌జేపీకి 29, ఆర్‌ఎల్‌ఎం, హెచ్‌ఎఎంలకు చెరో ఆరు స్థానాలు

సీట్ల పంపకాలపై నేడు ప్రతిపక్ష పార్టీల సమావేశం

6లో.



## కలైమామణి సాయిపల్లవి

సీఎం స్టాలిన్ చేతుల మీదుగా కలైమామణి పురస్కారం అందుకున్న సాయిపల్లవి

కళాకారులకు కలైమామణి పురస్కారాల ప్రధానం

90 మంది కళాకారులకు పురస్కారాలు

పురస్కారాలు అందుకున్న వారిలో సూర్య, విక్రమ్ ప్రభు తదితరులు



2లో.

## ఈత కెళ్లి మృత్యుఒడికి

బాపట్ల జిల్లా వాడరేవు తీరంలో విషాదం

అలల తాకిడికి కొట్టుకుపోయి ముగ్గురు మృతి

మృతులు అమరావతి 'విట్' విద్యార్థులు

అక్కడే మరో ఘటనలో ఇంకో ఇద్దరు గల్లంతు



చీరాల,,అక్టోబర్ 12, ప్రజావినికిడి
వారాంతపు సెలవు కావడంతో స్నేహితులతో సరదాగా గడిపేందుకు సముద్ర తీరానికి వెళ్లారు. ఉత్సాహంగా సముద్రంలో మునుగుతూ కేరింతలు కొడుతున్నారు. ఈ క్రమంలో వచ్చిన రాకాసి అల వారి ఆనందాన్ని మింగేసి.. మృత్యుఒడికి చేర్చింది. మిగతా 2లో...



# గ్లోబల్ డిజిటల్ గేట్‌వేగా వైజాగ్..

## విశాఖలో ఏఐ డేటా సెంటర్‌కు మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన

ప్రముఖ సంస్థ సిఫీ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో ప్రాజెక్టు నిర్మాణం

రెండు దశల్లో రూ.1500 కోట్ల భారీ పెట్టుబడి

సుమారు వెయ్యి మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు

నగరంలో తొలి ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ ఏర్పాటు

విశాఖ ,అక్టోబర్ 12, ప్రజావినికిడి
విశాఖకు మరో అంతర్జాతీయ ప్రతిష్ఠాత్మక సంస్థ తరలివచ్చింది. దేశ కృత్రిమ మేధ సాధికారత దిశగా విశాఖలో మొదటి ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ కు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఈ రోజు శంకుస్థాపన చేశారు. భీమిలి నియోజకవర్గం రుషికొండ, మధురవాడ ఐటీ పార్క్ లోని హిల్ నెంబర్ 3లో మిగతా 2లో...





## సుంకాలపై భయపడం

అమెరికా ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోంది

: అధిక సుంకాలపై చైనా మండిపాటు


బీజింగ్ : తమ ఉత్పత్తులపై మరో వంద శాతం సుంకాలు విధిస్తానంటూ అమెరికా అధ్యక్షు డు డోనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనపై చైనా మండిపడింది. అమెరికా ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందని ఆరోపిస్తూ దాని ఉడత ఊపులకు భయవపడే ప్రశ్నే లేదని స్పష్టం చేసింది. మిగతా 2లో...

## తగ్గుతున్న జననాలు..

ఆందోళన కలిగిస్తున్న గణాంకాలు

2023లో 2 లక్షలకు పైగా తగ్గిన జననాల నమోదు

కేంద్ర హోంశాఖ సీఆర్ఎస్ 2023 నివేదిక వెల్లడి



2లో.

## అమ్మాయిలు రాత్రివేళ బయటికి వెళ్లొద్దు : మమతా బెనర్జీ

పశ్చిమ బెంగాల్‌లోని దుర్గాపూర్‌లో వైద్య విద్యార్థినిపై సామూహిక అత్యాచారం

అమ్మాయిలు రాత్రి వేళల్లో బయట తిరగవద్దని సీఎం మమతా బెనర్జీ వ్యాఖ్య

ఇలాంటి నేరాలపై తమది జీరో టాలరెన్స్ విధానమని స్పష్టీకరణ

2లో.




## కల్తీ మద్యం నివారణకు సిట్

కల్తీ మద్యం నియంత్రణకు 'ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్'

ఫిర్యాదుల కోసం 14405 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు

శవ రాజకీయాలు, దుష్ప్రచారంపై సీఎం చంద్రబాబు తీవ్ర హెచ్చరిక



2లో.

## ఎస్సారెస్పీ-2 ప్రాజెక్టుకు దామోదర్ రెడ్డి పేరు

- తుంగతుర్తి సభలో ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- నల్గొండకు గోదావరి జలాలు ఆయన చలవేనన్న సీఎం
- 24 గంటల్లోనే జీవో జారీ చేస్తామని వెల్లడి
- దామోదర్ రెడ్డి కుటుంబానికి కాంగ్రెస్ అండగా ఉంటుందని హామీ
- ఆయన మృతికి సోనియా, ఖర్గే, రాహుల్ సంతాపం తెలిపారన్న సీఎం

సూర్యాపేట,అక్టోబర్ 12, ప్రజావినికిడి
తెలంగాణ దివంగత మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరుదైన గౌరవం ప్రకటించారు. ఆయన సేవలను చిరస్థాయిగా నిలిపేలా ఎస్సారెస్పీ-2 ప్రాజెక్టుకు 'రాంరెడ్డి దామోదర్ రెడ్డి ప్రాజెక్టు'గా నామకరణం చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు రానున్న 24 గంటల్లోనే అధికారికంగా జీవో (ప్రభుత్వ ఉత్తర్వు) జారీ చేస్తామని స్పష్టం చేశారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలో ఆదివారం నిర్వహించిన రాంరెడ్డి దామోదర్ రెడ్డి స్మారక సభలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మిగతా 2లో...



## కాంగ్రెస్‌కు ఓటేస్తే బుల్డోజర్లు వస్తాయి

జూబ్లీహిల్స్ ప్రజలు కారు కావాలో, బుల్డోజర్ కావాలో తేల్చుకోవాలన్న కేటీఆర్

కాంగ్రెస్ పాలనలో పేదల ఇళ్ల కూల్చివేతలు జరుగుతున్నాయని తీవ్ర ఆరోపణ

రెండేళ్లలో రూ. 2.80 లక్షల కోట్ల అప్పులు

హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందన్న కేటీఆర్

ఉప ఎన్నికలో కాంగ్రెస్‌ను ఓడిస్తేనే రాష్ట్రంలో అభివృద్ధి

బీజేపీ తెలంగాణకు పనికిరాని పార్టీ అని ఎద్దేవా

అక్టోబర్ 12, ప్రజావినికిడి
జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల వేడి రాజుకుంటున్న వేళ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధికి చిహ్నమైన 'కారు' గుర్తుకు ఓటేస్తారో, మిగతా 2లో...



## పుంజుకున్న రియల్ రంగం

రాష్ట్రంలో నిర్మాణ రంగ వృద్ధిరేటు

11.97 శాతం పెరుగుదల

మూడు నెలల్లో ఏఐ సిటీకి భూమి పూజ

: ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



6లో.

# గ్లోబల్ డిజిటల్ గేట్‌వేగా వైజాగ్..

(మొదటి పేజీ తరువాయి)
సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ ఏర్పాటు చేయబోయే 50 మెగావాట్ల ఏఐ ఆధారిత ఎడ్జ్ డేటా సెంటర్ తో పాటు ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ కు మంత్రి శంకుస్థాపన చేశారు.

**మంగళవాయిద్యాలతో మంత్రికి స్వాగతం..**
మధురవాడలోని ఐటీ పార్క్ కు చేరుకున్న మంత్రి నారా లోకేశ్ కు మంగళవాయిద్యాలతో నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. వేద మంత్రోచ్చారణల మధ్య ఏఐ ఆధారిత ఎడ్జ్ డేటా సెంటర్ తో పాటు, రుషికొండలో ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ కు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శిలాఫలకాలను ఆవిష్కరించారు.

**గ్లోబల్ డిజిటల్ గేట్ వేగా విశాఖ..**
ఏఐ ఆధారిత డేటా సెంటర్ రాకతో భారతదేశ తదుపరి గ్లోబల్ డిజిటల్ గేట్ వేగా విశాఖ రూపుదిద్దుకుంటుందని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. సముద్రపు కేబుల్ కనెక్టివిటీ, ఏఐ మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తుందని చెప్పారు. ప్రభుత్వం కేటాయించిన 3.6 ఎకరాల భూమిలో రూ.1,500 కోట్ల పెట్టుబడితో సిఫీ సంస్థ రెండు దశల్లో ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్ ను అభివృద్ధి చేయనుంది. తద్వారా వెయ్యిమందికి పైగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. నూతన కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ సదుపాయం వల్ల సముద్రపు కేబుల్ కనెక్టివిటీ మెరుగుపడనుంది.

**ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సహా సీనియర్ నేతల హాజరు..**
ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, పెన్మత్స విష్ణుకుమార్ రాజు, పి.గణబాబు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, గంటా రవితేజ, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావులతో పాటు సిఫీ చైర్మన్ రాజు వేగేశ్న, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్స్ హర్షా రామ్, రాజేష్ తిరుమల రాజు, సిఫీ అడ్మినిస్ట్రేషన్ మేనేజర్ చెన్నకేశవ్ తో పాటు ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, ఐటీసీ అండ్ ఈ సెక్రటరీ కాటంనేని భాస్కర్, ఏపీఐఐసీ ఎండీ అభిషిక్త్ కిషోర్, విశాఖ కలెక్టర్ హరీంద్రప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు ఎన్.యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే బుల్డోజర్లు వస్తాయి

(మొదటి పేజీ తరువాయి)
లేక విధ్వంసానికి ప్రతీకగా మారిన 'బుల్డోజర్'ను ఎంచుకుంటారో తేల్చుకోవాలని సూటిగా ప్రశ్నించారు. ఈ ఉప ఎన్నిక ద్వారా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి గట్టి గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో షేక్‌పేట్ డివిజన్‌కు చెందిన బీజేపీ సీనియర్ నాయకులు చెర్క మహేశ్ తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ ఈ ఘాటు వ్యాఖ్యలు చేశారు.



**పేదల ఇళ్లపై బుల్డోజర్ల దాడి**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో హైదరాబాద్‌లోని పేదల ఇళ్లపై బుల్డోజర్లు నడుపుతున్నారని కేటీఆర్ తీవ్రంగా ఆరోపించారు. కోర్టు ఉత్తర్వులు, చట్టబద్ధమైన పత్రాలు ఉన్నప్పటికీ, వాటిని ఏమాత్రం పట్టించుకోకుండా గరీబుల నివాసాలను కూల్చివేస్తున్నారని ధ్వజమెత్తారు. "కాంగ్రెస్‌కు ఓటేస్తే అభివృద్ధి జరగదు, బుల్డోజర్లు మాత్రమే వస్తాయి. ప్రజలు ఈ విషయాన్ని స్పష్టంగా గ్రహించాలి" అని ఆయన హెచ్చరించారు. రెండు సంవత్సరాల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఇటుక కూడా పెట్టలేదని, ఒక్క ఇల్లు కూడా కట్టలేదని విమర్శించారు. అభివృద్ధిని గాలికి వదిలేసి, రాష్ట్రాన్ని రూ. 2.80 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టారని ఆరోపించారు.

**హామీలన్నీ మోసమే...!**

ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను దారుణంగా మోసం చేసిందని కేటీఆర్ మండిపడ్డారు. నెలకు రూ. 4 వేల పెన్షన్ వంటి హామీలు అమలు కావాలంటే, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌ను ఓడించడమే మార్గమని అన్నారు. "ఈ ఎన్నికలో అధికార పార్టీ ఓడిపోతేనే వారికి భయం పుట్టి హామీలను అమలు చేస్తారు. ఒకవేళ పొరపాటున గెలిపిస్తే, మనం ఎన్ని మోసాలు చేసినా ప్రజలు ఏమీ చేయలేరనే ధీమాతో ఉంటారు" అని వ్యాఖ్యానించారు.
బీసీ రిజర్వేషన్లు, అజారుద్దీన్‌కు ఎమ్మెల్సీ పదవి, ముస్లింలకు ఖబరస్థాన్ స్థలం వంటి విషయాల్లోనూ కాంగ్రెస్ మోసపూరితంగా వ్యవహరించిందని దుయ్యబట్టారు. "ప్రజలను తెలిసి తెలిసి మోసం చేయడమే రేవంత్ రెడ్డి నైజం. గతంలో 'మోసం చేసే వాళ్లనే ప్రజలు నమ్ముతారు' అని ఆయనే స్వయంగా చెప్పారు" అని కేటీఆర్ గుర్తుచేశారు.

**బీజేపీపైనా విమర్శలు**
ఈ సందర్భంగా బీజేపీపైనా కేటీఆర్ విమర్శలు గుప్పించారు. బీజేపీ తెలంగాణ రాష్ట్రానికి ఏమాత్రం పనికిరాని పార్టీ అని, కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేయడం అంటే ఆ ఓటును మోరీలో వేసినట్లేనని ఆయన ఎద్దేవా చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఓటుకు రూ. 10,000 పంచి గెలవాలని చూస్తోందని సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాద్ నగరం తిరిగి అభివృద్ధి పథంలో పయనించాలంటే కేసీఆర్ నాయకత్వం మళ్లీ రావాలని, అందుకు జూబ్లీహిల్స్ నుంచే నాంది పలకాలని పార్టీ శ్రేణులకు, ప్రజలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. రెండేళ్లుగా కేసీఆర్‌ను తిట్టడం మినహా రేవంత్ రెడ్డి ప్రజలకు చేసిందేమీ లేదని ఆయన విమర్శించారు.

# కల్తీ మద్యం నివారణకు సిట్

**అమరావతి, అక్టోబర్ 12, ప్రజావినికిడి**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కల్తీ మద్యం.. వైసీపీ ప్రభుత్వం నుంచి వారసత్వ సంపదగా వచ్చిందని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఓ వైపు గంజాయ్, మరోవైపు కల్తీ మద్యంతో రాష్ట్రాన్ని ఛిన్నాభిన్నం చేశారని సీఎం మండిపడ్డారు. జగన్ నేతృత్వాన వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అరాచకాల్ని గుర్తు చేసే ప్రయత్నం చేశారు ముఖ్యమంత్రి. కల్తీ మద్యాన్ని చట్టబద్ధం చేసి మరీ, గత పాలకులు నేర సామ్రాజ్యం సృష్టించారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.
కల్తీ మద్యం నివారణకు సిట్, గంజాయ్ నివారణకు ఈగల్ బృందాలు ఏర్పాటు చేసి కట్టడి చేశామని చంద్రబాబు చెప్పారు. ఇంత చేస్తున్నా కొందరు కాదని బరితెగిస్తే చూస్తూ ఊరుకుంటామా? అని చంద్రబాబు ప్రశ్నించారు. నేరస్థులు ఏ ముసుగులో వచ్చినా కట్టడి చేసి తీరుతామన్నారు. ఎంతటి వారైనా, ఎవరైనా ఉపేక్షించేది లేదని.. కల్తీ మద్యం నివారణ దిశగా ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్ ను అందుబాటులోకి తెచ్చామని చంద్రబాబు తెలిపారు. ప్రతీ మద్యం బాటిల్‌పై ఉండే లేబుల్‌ని స్కాన్ చేయటం ద్వారా మద్యం నాణ్యత తెలుసుకునేలా యాప్ రూపకల్పన చేశామని చంద్రబాబు వెల్లడించారు. వ్యవస్థ ప్రక్షాళన దిశగా ఉత్తమ విధానాలు అందుబాటులోకి తెచ్చామన్నారు చంద్రబాబు.'రాజకీయ ముసుగు తొడుక్కొని నేరాలు చేయాలని చూస్తున్నారు. నా దగ్గర అలాంటి వాళ్ల ఆటలు సాగవు. నకిలీ మద్యంపై సిట్ ఏర్పాటు చేస్తున్నాం. నకిలీ మద్యం తయారీకి చెక్ పెట్టేందుకు టెక్నాలజీ తీసుకువస్తున్నాం. ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్ అందుబాటులోకి తెస్తున్నాం. మద్యం నాణ్యత తెలుసుకునేలా యాప్ ఏర్పాటు చేస్తున్నాం. హెలోగ్రామ్ స్కాన్ చేస్తే బ్యాచ్ నంబర్, మద్యం క్వాంటిటీ, ధరలు వంటి పూర్తి వివరాలు వస్తాయి' అని చంద్రబాబు అన్నారు.
అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివారం సాయంత్రం మీడియా సమావేశం నిర్వహించారు. లిక్కర్ అంశంతో సహా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చంద్రబాబు మాట్లాడారు. 'కూటమి ప్రభుత్వానికి వారసత్వంగా వచ్చిన సమస్యల్లో నకిలీ మద్యం ఒకటి. గత ప్రభుత్వం నకిలీ మద్యాన్ని ఏరులై పారించి లీగలైజ్ చేసింది. గంజాయిని వాణిజ్య పంటగా భావించి గత పాలకులు పండించారు. గంజాయి సరఫరా చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక వ్యవస్థలను ప్రక్షాళన చేయడం ప్రారంభించాం. గత ప్రభుత్వంలోని పెద్దలు.. తమకు సంబంధించిన మనుషులకు చెందిన కంపెనీల బ్రాండ్లనే అమ్మారు. బలవంతంగా డిస్టలరీలను హ్యాండోవర్ చేసుకున్నారు.. ఓ నేర సామ్రాజ్యాన్ని సృష్టించారు. గత ప్రభుత్వంలో జరిగిన మద్యం దోపిడీపై సిట్ వేశాం. విచారణ జరుగుతోంది. మద్యం విషయంలో కొందరు ఇంకా కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారు. నేరాలు చేయడం.. ఎదుటి వారిపై ఆ నేరాల్ని మోపి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. అలాంటి వారిపై చర్యలు తీసుకుంటాం.. కంట్రోల్లో పెడతాం. గతంలో పొరుగు రాష్ట్రాల నుంచి మద్యం మన రాష్ట్రానికి వచ్చేది. గత పాలనలో నాణ్యమైన మద్యం లేకపోవడం.. ధరలు విపరీతంగా ఉండడంతో పొరుగు రాష్ట్రాల నుంచి మద్యం తెచ్చుకోడానికి చాలా మంది ప్రయత్నించేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. బెస్ట్ మద్యం పాలసీ తెచ్చాం' అని చంద్రబాబు అన్నారు.
'శవరాజకీయాలు చేయటంలో ఆరితేరిన వారు కుట్రలకు యత్నిస్తున్నారు. తండ్రి చనిపోతే ఆ శవం నుంచే రాజకీయం మొదలుపెట్టిన వారు బ్లూ మీడియాని అడ్డుపెట్టుకుని తప్పుడు ప్రచారాలకు తెరలేపారు. రాజకీయం కోసం ఎలాంటి కుట్రలు పన్నినా ఉపేక్షించేది లేదు. ప్రభుత్వ విశ్వసనీయత ఎవరు దెబ్బతీయాలని చూసినా చూస్తూ ఊరుకోం. ఎక్సైజ్ అధికారులు కూడా ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేయకుంటే ఇబ్బందులు పడతారు. అస్తవ్యస్తం చేసిన శాఖను సమగ్ర ప్రక్షాళన దిశగా ముందుకెళుతున్నాం. ప్రభుత్వ చర్యల్ని పరీక్షిద్దామని అనుకుని బలిపశువులు కావొద్దు' అని చంద్రబాబు హెచ్చరించారు.

# సుంకాలపై భయపడం

ఈ మేరకు చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. బీజింగ్‌తో కలిసి నడవా లని అనుకుంటే ఈ విధంగా తరచూ బెదిరింపులకు దిగడం పద్ధతి కాదని ఆయన హితవు పలికారు. చైనాపై అధిక సుంకాలు విధిస్తానంటూ ప్రతి సంద ర్భంలోనూ హెచ్చరించడం సరికాదని చెప్పారు.
రేర్ ఎర్త్ ఖనిజాల ఎగుమతిపై ఆంక్షలు
ట్రంప్ తాజా ప్రకటనతో చైనా వస్తువులపై విధించిన సుంకాలు 130 శాతానికి చేరాయి. ట్రంప్ చర్యకు ప్రతిగా చైనా కూడా రేర్ ఎర్త్ పరికరాలు, వాటికి సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానంపై తాజాగా ఎగుమతి ఆంక్షలు విధించింది. దేశ భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపింది. వీటిని ఎగుమతి చేయాలని అనుకునే వారు విధిగా ప్రత్యేక లైసెన్స్ పొందాల్సి ఉంటుంది. అమెరికా చర్యకు ఈ ప్రతి చర్య అవసరమేనని చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. అమెరికా కనుక సుంకాలపై పట్టు వీడని పక్షంలో తమ చట్టబద్ధమైన హక్కులు, ప్రయోజనాల పరిరక్షణ కోసం చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.అమెరికా చర్యలు చైనా ప్రయోజనాలకు తీవ్ర హాని కలిగిస్తాయని, రెండు దేశాల మధ్య నెలకొన్న ద్వైపాక్షిక ఆర్థిక, వాణిజ్య చర్చల వాతావరణాన్ని దెబ్బ తీస్తాయని చెప్పింది. మాడ్రిడ్‌లో వాణిజ్య చర్చలు జరిగినప్పటి నుంచీ తమపై అమెరికా నిరంతరాయంగా ఆంక్షలు విధిస్తూనే ఉన్నదని ఆరోపించింది. 'మేము జగడాన్ని కోరుకోవడం లేదు. అలాగని పోరుకు భయపడేదే లేదు' అని తేల్చి చెప్పింది. ప్రపంచ వాణిజ్యంపై ప్రతికూల ప్రభావం చూపే ఏకపక్ష వాణిజ్య ఆంక్షలకు స్వస్తి చెప్పాలని చైనా ఎప్పటి నుంచో కోరుతున్నప్పటికీ అమెరికా దానిని పెడచెవిన పెడుతోంది.అమెరికా, చైనా మధ్య వివాదానికి ప్రధాన కారణం రేర్ ఎర్త్ ఖనిజాలు. సెమీకండక్టర్లు, విద్యుత్ వాహనాలు, రక్షణ పరికరాల ఉత్పత్తికి ఇవి అత్యవసరం. ఒక్క మాటలో చెప్పాలంటే జెట్ ఇంజిన్ల నుంచి రాడార్ వ్యవస్థల తయారీ వరకూ రేర్ ఎర్త్ ఖనిజాల అవసరం ఉంటుంది. ల్యాప్‌టాప్‌లు, ఫోన్లు వంటి వినియోగ ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీకీ ఇవి అవసరమే. ప్రపంచ రేర్ ఎర్త్ మైనింగ్‌లో చైనా వాటా సుమారు 70 శాతం. ప్రపంచ రేర్ ఎర్త్ ప్రాసెసింగ్‌లో సైతం 90 శాతం వరకూ చైనాదే ఆధిపత్యం.చైనాపై సుంకాలు పెంచుతూ అమెరికా తీసుకున్న నిర్ణయం నేపథ్యంలో ఈ ఏడాది ప్రారంభంలో రేర్ ఎర్త్ ఎగుమతులను బీజింగ్ నిలిపివేసింది. సంప్రదింపుల నేపథ్యంలో అవి తిరిగి ప్రారంభమయ్యాయి. అన్ని అంశాలను పరిశీలించిన తర్వాతే ఎగుమతులపై తాజాగా నియంత్రణలు విధించామని, వీటిని నిషేధంగా చూడకూడదని చైనా వాణిజ్య శాఖ తెలిపింది. ప్రమాణాలను పాటించే ఎగుమతులకు అనుమతులు కొనసాగుతాయని చెప్పింది.

# కలైమామణి సాయిపల్లవి

చెన్నై **అక్టోబర్ 12, ప్రజావినికిడి**
కళారంగంలో విశేష కృషి చేసిన ప్రతిభావంతులను తమిళనాడు ప్రభుత్వం సత్కరించింది. చెన్నైలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎం.కే. స్టాలిన్ 2021, 2022, 2023 సంవత్సరాలకు గాను "కలైమామణి" పురస్కారాలను ప్రదానం చేశారు.మొత్తం 90 మంది కళాకారులు వివిధ విభాగాలలో ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని అందుకున్నారు. 2021 సంవత్సరానికి గాను నటనా విభాగంలో ప్రముఖ నటి సాయిపల్లవి ఈ పురస్కారానికి ఎంపిక కాగా, ముఖ్యమంత్రి స్టాలిన్ స్వయంగా ఆమెకు అవార్డును అందజేశారు.అలాగే, నటులు ఎస్.జే. సూర్య, విక్రమ్ ప్రభు తదితరులు కూడా పురస్కారాలు అందుకున్న వారిలో ఉన్నారు. సంగీతం, నృత్యం, నాటకం, సినిమా వంటి విభాగాల్లో విశేష కృషి చేసిన కళాకారులను ప్రభుత్వం గుర్తించి సత్కరించింది.కలైమామణి పురస్కారం తమిళనాడులో కళారంగానికిచ్చే అత్యున్నత గౌరవంగా పరిగణించబడుతుంది. ఈ పురస్కారాల ద్వారా కళా సాంస్కృతిక రంగాన్ని ప్రోత్సహించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని ముఖ్యమంత్రి స్టాలిన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

# తగ్గుతున్న జననాలు..

### ఆందోళన కలిగిస్తున్న గణాంకాలు

### 2023లో 2 లక్షలకు పైగా తగ్గిన జననాల నమోదు

### కేంద్ర హెూంశాఖ సీఆర్ఎస్ 2023 నివేదిక వెల్లడి

**అక్టోబర్ 12, ప్రజావినికిడి**
దేశంలో జననాల నమోదు గణనీయంగా తగ్గుముఖం పడుతోంది. 2022 సంవత్సరంతో పోలిస్తే 2023లో రెండు లక్షలకు పైగా జననాలు తక్కువగా నమోదయ్యాయి. గత ఐదేళ్ల కాలంలో జననాల నమోదు తగ్గడం ఇది మూడోసారి కావడం గమనార్హం. ఇదే సమయంలో మరణాల నమోదులో స్వల్ప పెరుగుదల కనిపించింది. కేంద్ర హెూంశాఖ ఆధ్వర్యంలోని రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా (ఆర్‌జీఐ) విడుదల చేసిన 'సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ (సీఆర్ఎస్) 2023' నివేదికలో ఈ కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి.ఈ నివేదిక ప్రకారం 2023లో దేశవ్యాప్తంగా 2.52 కోట్ల జననాలు నమోదయ్యాయి. ఇది 2022లో నమోదైన జననాలతో పోలిస్తే 2,32,094 (0.9 శాతం) తక్కువ. దేశంలో సంతానోత్పత్తి రేటు తగ్గుతోందనడానికి ఇది ఒక సంకేతంగా నిపుణులు భావిస్తున్నారు. మరోవైపు, 2023లో మొత్తం 87 లక్షల మరణాలు నమోదయ్యాయి. 2022తో పోలిస్తే ఇది కేవలం 9,749 (0.1 శాతం) మాత్రమే ఎక్కువ కావడంతో, మరణాల సంఖ్య దాదాపు స్థిరంగా ఉన్నట్లేనని నివేదిక స్పష్టం చేసింది.ఈ నివేదికలో మరికొన్ని ఆందోళనకరమైన అంశాలు కూడా ఉన్నాయి. దేశంలో ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాల్లో జరిగే ప్రసవాల శాతం క్రమంగా తగ్గుతోంది. 2022లో ఇది 75.5 శాతంగా ఉండగా, 2023 నాటికి 74.7 శాతానికి పడిపోయింది. కరోనా మహమ్మారికి ముందు ఇది 80 శాతానికి పైగా ఉండేది.
అలాగే, సరైన సమయంలో వైద్య సహాయం అందక ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య కూడా పెరుగుతోంది. 2022లో ఇలాంటి మరణాలు 50.7 శాతంగా నమోదు కాగా, 2023లో ఆ సంఖ్య 53.4 శాతానికి పెరిగింది. కరోనాకు ముందు ఈ తరహా మరణాలు 40 శాతం లోపే ఉండటం గమనార్హం. ఈ గణాంకాలు దేశ ఆరోగ్య వ్యవస్థ పనితీరుపై కొత్త చర్చకు దారితీస్తున్నాయి.

## ఎస్సారెస్పీ-2 ప్రాజెక్టుకు దామోదర్ రెడ్డి పేరు

(మొదటి పేజీ తరువాయి)
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "నల్గొండ గడ్డపై గోదావరి నీళ్లు ప్రవహిస్తున్నాయంటే అది కేవలం దామన్న ధైర్యం, పట్టుదల వల్లే సాధ్యమైంది. ఆయన ఒత్తిడితోనే నాటి ప్రభుత్వం ఎస్సారెస్పీ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లింది" అని గుర్తుచేశారు. తుంగతుర్తి ప్రజల అభివృద్ధి కోసం ఆర్‌డీఆర్ నిస్వార్థంగా పనిచేశారని సీఎం కొనియాడారు.దామోదర్ రెడ్డి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ, అధిష్ఠానం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని సీఎం భరోసా ఇచ్చారు. ఆయన మృతి పట్ల కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారని తెలిపారు. సోనియా గాంధీ స్వయంగా ఆయన కుటుంబానికి అండగా ఉంటామని చెప్పారని వెల్లడించారు.
ఎస్సారెస్పీ–2 ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంత రైతుల సాగునీటి కష్టాలు తీరతాయని, ఇది దామోదర్ రెడ్డి ఆశయాలకు దక్కే నిజమైన నివాళి అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# ఈతకెళ్లి మృత్యుఒడికి

(మొదటి పేజీ తరువాయి)
వేర్వేరుగా జరిగిన రెండు ఘటనల్లో ముగ్గురు ఇంజనీరింగ్ విద్యార్థులు మరణించగా.. మరో ఇద్దరు యువకులు గల్లంతయ్యారు. బాపట్ల జిల్లా చీరాల మండలం వాడరేవు తీరప్రాంతంలో ఆదివారం ఈ పెనువిషాదం చోటుచేసుకుంది. అమరావతిలోని విట్ కళాశాలకు చెందిన బి.సాయి మణిదీప్ (20), వంగల శ్రీసాకేత్ (20), పెంటెల జీవన్ సాత్విక్ (20) మరో నలుగురు మిత్రులతో కలిసి ఆదివారం బస్సులో వాడరేవు తీరానికి వచ్చారు. సాయంత్రం వరకు సరదాగా గడిపారు. మణిదీప్ సముద్రంలో ఈతకొట్టే క్రమంలో లోతుకు వెళుతుండగా.. అప్పటికే పలుమార్లు కేకలు వేసిన శ్రీసాకేత్, సాత్విక్.. మణిదీపను వెనక్కు తెచ్చేందుకు వెళ్లారు. ఆ సమయంలో అలల తాకిడికి మణిదీప్ కొట్టుకుపోతుండగా కాపాడేందుకు ప్రయత్నించిన ఇద్దరు మిత్రులు కూడా గల్లంతయ్యారు. వారి కోసం గజ ఈతగాళ్లు, మెరైన్ పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. కాసేపట్లోనే అక్కడికి సమీపంలోని ఒడ్డుకు మృతదేహాలు కొట్టుకొచ్చాయి. మరణించిన ముగ్గురూ హైదరాబాద్‌కు చెందిన వారిగా గుర్తించారు. మరోవైపు వేటపాలెం మండలం వడ్డె సంఘం గ్రామానికి చెందిన కుంచన షారోన్ (18) రాజమండ్రిలోని ఓ కళాశాలలో బీటెక్ చదువుతున్నాడు. అదే గ్రామానికి చెందిన కోట గౌతమ్ (16) చీరాలలోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. ఇద్దరూ కలిసి ఆదివారం వాడరేవు తీరానికి వచ్చారు. సరదాగా సముద్రంలోకి దిగి అలల తాకిడికి గల్లంతయ్యారు. వీరి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## అమ్మాయిలు రాత్రివేళ బయటికి వెళ్లొద్దు : మమతా బెనర్జీ

పశ్చిమ బెంగాల్‌లోని దుర్గాపూర్‌లో వైద్య విద్యార్థినిపై జరిగిన సామూహిక అత్యాచార ఘటనపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. అమ్మాయిలు, ముఖ్యంగా హాస్టళ్లలో ఉండే విద్యార్థినులు రాత్రి వేళల్లో బయటకు వెళ్లకపోవడం మంచిదని ఆమె సూచించారు. అయితే, ఇలాంటి కిరాతక ఘటనల పట్ల తమ ప్రభుత్వం ఎంతమాత్రం సహించబోదని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించినట్లు ఆమె స్పష్టం చేశారు.ఆదివారం కోల్‌కతా విమానాశ్రయంలో మీడియాతో మాట్లాడుతూ, "బయటి రాష్ట్రాల నుంచి ఎంతో మంది విద్యార్థులు ఇక్కడ చదువుకోవడానికి వస్తున్నారు. రాత్రిపూట ఎవరు ఎక్కడికి వెళుతున్నారో పోలీసులకు తెలియదు. ప్రతి ఇంటికీ వెళ్లి పోలీసులు కాపలా కాయలేరు కదా. రాత్రి 12:30 గంటలకు బయటకు వెళ్లినప్పుడు ఏదైనా జరిగితే...! మేము ఆ ఘటనను ఖండిస్తున్నాం. ఎక్కడికైనా వెళ్లే స్వేచ్ఛ అందరికీ ఉంది, కానీ జాగ్రత్తగా ఉండాలి" అని మమతా బెనర్జీ అన్నారు. విద్యార్థుల భద్రత విషయంలో ప్రైవేట్ మెడికల్ కాలేజీ యాజమాన్యానికి కూడా బాధ్యత ఉంటుందని ఆమె గుర్తుచేశారు.
ఒడిశాలోని జలేశ్వర్‌కు చెందిన ఓ యువతి దుర్గాపూర్‌లోని ఒక ప్రైవేట్ మెడికల్ కాలేజీలో ద్వితీయ సంవత్సరం చదువుతోంది. శుక్రవారం రాత్రి ఆమె తన స్నేహితుడితో కలిసి భోజనం కోసం కాలేజీ క్యాంపస్ బయటకు వెళ్లింది. ఆ సమయంలో బైక్‌లపై వచ్చిన కొందరు యువకులు వారిని వెంబడించి, అసభ్యంగా ప్రవర్తించారు. విద్యార్థిని స్నేహితుడిని బెదిరించి పంపించివేసి, ఆమెను సమీపంలోని అటవీ ప్రాంతంలోకి లాక్కెళ్లి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఆమె మొబైల్ ఫోన్ కూడా లాక్కుని పడేశారు.కాసేపటి తర్వాత ఆ స్నేహితుడు మరికొందరితో కలిసి అక్కడికి చేరుకోగా, విద్యార్థిని గాయాలతో కిందపడి ఉండటాన్ని గమనించి ఆసుపత్రికి తరలించారు. కాలేజీ యాజమాన్యం ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు రంగంలోకి దిగారు. ఈ ఘటనకు సంబంధించి షేక్ రియాజుద్దీన్, అపు బౌరి, ఫిర్దోస్ షేక్‌లను అరెస్ట్ చేశారు. మరో ఇద్దరి కోసం గాలిస్తున్నారు.ఈ ఘటనపై జాతీయ మహిళా కమిషన్‌కూడా స్పందించింది. ఐదు రోజుల్లోగా యాక్షన్ టేకెన్ రిపోర్ట్ సమర్పించాలని పశ్చిమ బెంగాల్ డీజీపీని ఆదేశించింది. విద్యార్థినికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని మెడికల్ కాలేజీ యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది.

# నవదీప్ ఫౌండేషన్, రెడీ టు సర్వ్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**ప్రజావినికిడి,(హైదరాబాద్):** బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ వద్ద నవదీప్6 ఫౌండేషన్, రెడీ టు సర్వ్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.గత 13 సంవత్సరాలుగా ప్రతి ఆదివారం ఏదో ఒక ప్రభుత్వ ఆస్పత్రి వద్ద నిరంతరంగా ఈ సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్న రెడీ టు సర్వ్ ఫౌండేషన్ సభ్యులు,ఈసారి సుమారు 300 మంది పేదలకు,రోగుల బంధువులకు భోజనం అందించారు.స్వచ్ఛంద దాతల సహకారంతో జరుగుతున్న ఈ పుణ్య కార్యక్రమం ప్రశంసనీయమని నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో మరింతమంది దాతలు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధులుగా సతీష్ గౌడ్ శ్రీ దేవి చంద్ర రెడ్డి అనంత రెడ్డి పద్మావతి ప్రకాష్ రాజు నవదీప్ ఫౌండేషన్ సభ్యులు సామర్ల సత్యనారాయణ,వారి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అధ్యక్షుడిగా కీర్తి అనంతాచారి ఘన విజయం

**విజయం సాధించిన వారికి పత్రాలు అందజేసిన ఎన్నికల అధికారులు..**



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):అక్టోబర్ 12,** మలక్పేట నియోజకవర్గ దిల్సుఖ్నగర్ విశ్వబ్రాహ్మణ స్వర్ణకార ఎన్నికల్లో మొత్తం 537 ఓట్లు ఉండగా 508 పోలయ్యాయి.అధ్యక్షు డిగా ముగ్గురు,ప్రధాన కార్యదర్శిగా ఇద్దరు, కోశాధికారిగా ఇద్దరు పోటీలో ఉన్నట్లు చీఫ్ ఎన్ని కల అధికారి ఎర్రోజు వేణుగోపాల్ తెలిపారు. అధ్యక్షుడిగా కీర్తి అనంతాచారి 250 ఓట్లు సాధించి సమీప అభ్యర్థి కిష్టాపురం రవిచారిపై 85 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. అధ్యక్షుడిగా పోటీ చేసిన మరో అభ్యర్థి రాగిఫణి వెంకటరమణకి 84 ఓట్లు రాగా 9 ఓట్లు చెల్లకుండా పోయాయి ప్రధాన కార్యదర్శిగా శ్రీరామదాసు గోవర్ధనచారి 269 ఓట్లు సాధించి అనంతపురం సరేషాచారిపై 43 ఓట్ల ఆధి క్యంతో గెలుపొందారు కోశాధికారిగా తటుకునూది రవిచారి 290 ఓట్లు సాధించి ఆకునూరి శివచారిపై 82 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

## చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**ఆదివారం రోజు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోనిసాహెబ్ నగర్ ప్రభుత్వ పాఠశాలఎస్.కే.డి నగర్ డిపిఎస్ స్కూల్టీచర్స్ కాలనీ వినాయక మండపంలో ఏర్పాటు చేసిన పోలియో కార్యక్రమంలో బి. యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి హాజరై పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ,రెండు చుక్కలు,జీవితానికి ఒక మెట్టు.0-5 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలను వేయించాలి అనిపిల్లలను పోలియో మహమ్మారి నుండి కాపాడుకోవడానికి, భవిష్యత్తులో వారు ఆరోగ్యంగాఉండడానికి తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ బిడ్డలకు పోలియో చుక్కలు వేయించాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు మౌనిక,లేక శ్రీ, అక్సా పాల్ టీచర్స్ కాలనీ ఫేస్ టు అధ్యక్షులు శివ,పార్టీ డివిజన్ ఉపాధ్యక్షులు జైపాల్ రెడ్డి,ఓబిసి మోర్చా అధ్యక్షులు మహేష్ గౌడ్, బీజేవైఎం.అధ్యక్షులు సురేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

## చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**ఆదివారం రోజు మన్సూరాబాద్ డివిజన్ లో గల మన్సూరాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి 0 నుండి 5 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేయడం జరిగింది.ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, పోలియో రహిత సమాజం నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత మీ చుట్టుపక్కల బంధువులు,మిత్రులు అందరికీ ఈ కార్యక్రమం గురించి తెలియజేసి,పిల్లలకు పోలియో చుక్కలు వేయించండి.నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,ఆనంతుల రాజిరెడ్డి,యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి,జగదీష్ యాదవ్,రుద్ర యాదగిరి నేత,విజయ్ భాస్కర్ రెడ్డి,డాక్టర్లు,సిబ్బంది,పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాగారం బాలాజీ స్వీట్ హౌస్

# 100 గజాలు కబ్జా..

**కోటి రూపాయల ప్రభుత్వ భూమిని కాపాడలేకపోతున్న మున్సిపల్ అధికారులు..**

**అక్రమ కబ్జాదారులకు కొమ్ముకాస్తున్న మున్సిపల్ అధికారులు..**

**మున్సిపల్ అధికారులకు పెద్ద మొత్తంలో మూడుపులు ముట్టాయి అన్న శ్రీనాథ్ గౌడ్..**


**ప్రభుత్వ భూమి కాపడలేని హైడ్రా అధికారులు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం..**













**ప్రజావినికిడి, (నాగారం):** నాగారం మున్సిపల్ పరిధిలోని బాలాజీ స్వీట్ హౌస్ భవన స్థలంలో 100 గజాల ప్రభుత్వ స్థలం ఉందని సంబంధిత రెవెన్యూ అధికారులు సర్వే చేసి ఇచ్చిన 100 గజాలను ఆధీనంలోకి తీసుకొని మున్సిపల్ అధికారులు అంతంత మాత్రం చర్యలు తీసుకున్న హైడ్రా అధికారులు అంటున్న శ్రీనాథ్ గౌడ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనాథ్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ, నాగారం మున్సిపల్ పరిధిలోని రాఘవేంద్ర హొటల్ ఎదురుగా ఉన్నటువంటి బాలాజీ స్వీట్ హౌస్ సర్వే నంబర్ 354 ఇది ప్రభుత్వ స్థలం అనేసి గతంలో మండల గిర్దవారు సర్వేయర్ తేది.అక్టోబర్ 22 2024 నాడు సర్వే చేసినటువంటి ధ్రువీకరణ పత్రమును అడిగినటువంటి సీనియర్ నాయకులు శ్రీనాథ్ గౌడు కు ఇవ్వడం జరిగిందని దానిని మున్సిపల్ అధికారులకు హైడ్రా అధికారులకు 100 గజాల ప్రభుత్వ స్థలమును ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకోవాలని వినతి పత్రాలను ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు.అనంతరం మీడియాకు ఆ పత్రాలను ఇవ్వడంతో పలు పత్రికలలో ప్రచురితం కావడం జరిగిందని అనంతరం మున్సిపల్ అధికారులు హైడ్రా అధికారులు కలిసి బాలాజీ స్వీట్ హౌస్ పాత భవనంపై కొత్తగా రెండు అంతస్తులు వేయగా అందులో నాలుగో అంతస్థును కూల్చడం జరిగిందని, మూడవ అంతస్తు వదలడంతో మూడో అంతస్తును కొద్దికొద్దిగా అక్రమంగా పూర్తి చేస్తున్నాడని ఆయన తెలిపారు.ఈ బాలాజీ స్వీట్ హౌస్ లో 100 గజాల ప్రభుత్వ స్థలమును తీసుకోపోగా మూడవ అంతస్తు కట్టడాలు కడుతుంటే అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఈసీఐఎల్ నుండి కీసరకు వెళ్లే ప్రధాన రహదారిలో ఉందని ఈ ప్రభుత్వ స్థలం సుమారు కోటి రూపాయలు విలువ చేస్తుందని గజం లక్ష రూపాయల చొప్పున పలుకుతుందని కోటి రూపాయల ప్రభుత్వ స్థలమును ఎందుకు వదిలేస్తున్నారని స్థానిక అధికారులను హైడ్రా అధికారులను ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా హైడ్రా అధికారులు స్థానిక మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు కమిషనర్ చొరవ చూపి 100 గజాల ప్రభుత్వ స్థలమును అధీనంలోకి తీసుకొని అక్రమంగా నిర్మిస్తున్న భవనమును కూల్చాలని ఆయన అధికారులను కోరారు. అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోనట్లయితే అధికారులు చర్యలు తీసుకునేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని మునిసిపల్ ఆఫీస్ ఎదుట ధర్నాకు దిగుతామని ఆయన మీడియాకు తెలిపారు.


## హయత్ నగర్ లోబొడ్రాయి విగ్రహా ప్రతిష్ట కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి హరీష్ రావు..

## మాజీ మంత్రి శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి..ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి..

**ప్రజావినికిడి,(హయత్ నగర్):** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని దసరా గుడి ప్రాంగణంలో జరుగుతున్న బొడ్రాయి విగ్రహా ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజు జరిగిన విగ్రహా ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి వర్యులు హరీష్ రావు,శ్రీమతి.సబితా ఇంద్రారెడ్డి ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పార్టీలకు అతీతంగా ఇట్టి బొడ్రాయి ఈకార్యక్రమం విజయవంతం చేసినందుకు మా యొక్క శుభాశీస్సులు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి,మాజీ



కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి,కొప్పుల విఠల్ రెడ్డి,జిట్టా రాజశేఖర్ రెడ్డి,సాగర్ రెడ్డి సీనియర్ నాయకులు భాస్కర్ సాగర్,మల్లీశ్వరి రెడ్డి,జక్కిడి



రఘువీర్ రెడ్డి,స్కైలాబ్,పారంద రమేష్,సాయిచంటి బొడ్రాయి ఉత్సవ సమితి కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష మంది క్షత్రియ రాజ్ పుత్ లతో భారీ భాహిరంగ సభ





## ఎమ్మెల్యే మక్కన్ సింగ్

**ప్రజావినికిడి,(అంబర్ పేట్):** త్వరలో లక్ష మంది క్షత్రియ రాజ్ పుత్ లతో భారీ భాహిరంగ సభను ఏర్పాటు చేయనున్నట్టు రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ అన్నారు.హైదరాబాద్ అంబర్పేటలోని మహారాణ ప్రతాప్ ఫంక్షన్ హాల్ లో రాజ్ పుత్ క్షత్రియ సమాజ్ దసరా సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ విచ్చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్షత్రియుల సమస్యల పరిష్కారం కోసం రాజధానిలో లక్ష మందితో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్టు తెలిపారు. అంతేగాకుండా రాష్ట్ర ప్రభుత్వం క్షత్రియ సమాజం కోసం ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసే దిశగా కృషి చేస్తానని పేర్కొన్నారు. సమాజంలోని పేద బడుగు బలహీన వర్గాల ప్రజల ఆర్థిక అభివృద్ధికి అందరూ సంఘటిత సహకారం అందించాలని కోరారు. మారుతున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని కనుగుణంగా క్షత్రియ సమాజంలోని యువతి,యువకులు ఆయా రంగాల్లో రాణించాలని సూచించారు. అనంతరం 10వ తరగతి,ఇంటర్,బీటెక్ తదితర విద్యలో రాణించిన ప్రతిభావంతుల విద్యార్థినీ, విద్యార్థులకు స్కాలర్షిప్ లతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో క్షత్రియు రాజ్‌పుత్ సభా అధ్యక్షులు ఠాకూర్ జైవీర్ సింగ్, ఉపాధ్యక్షులు మహేందర్ ప్రతాప్ సింగ్,సెక్రటరీ ఠాకూర్ అరుణ్ సింగ్,జనరల్ సెక్రటరీలీలు ఠాకూర్ సంతోష్ సింగ్,ఠాకూర్ భవానీ సింగ్,మురళి మోహన్ సింగ్, ఆర్గనైజర్ సెక్రటరీలు ఠాకూర్ సునితా దేవి, ఠాకూర్ సుధీర్ సింగ్, గణేష్ ప్రసాద్ సింగ్, ఠాకూర్ నర్సింగ్ భాన్ సింగ్,అడ్వకేట్ ఠాకూర్ శివ్ చరణ్ సింగ్,ట్రెజరర్ ఠాకూర్ నరేందర్ సింగ్,ఎల్ రాంప్రతాప్ సింగ్, ఠాకూర్ ప్రేమ్ సింగ్, పుష్పరాజ్ సింగ్ బయ్యాస్,అడ్వకేట్ ఠాకూర్ జస్వంత్ సింగ్, ఠాకూర్ మనోహర్ సింగ్,ఠాకూర్ భరత్ సింగ్,సీజే సంపత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ కార్మిక శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా కార్మిక వర్గం చైతన్యం కావాలి

## సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి పిలుపు




**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):** కేంద్ర ప్రభుత్వం దేశంలో ఉన్నటువంటి శ్రామిక వర్గాన్ని విస్మరించి వారి శ్రమను ద్రోచి బడా కుబేరులకు అప్పచెప్పేందుకు ప్రయత్నాలు చేస్తా ఉన్నదని అందులో భాగమే చట్టాలలో తీసుకువస్తున్న మార్పులు అని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి తెలియజేశారు. నేడు హిమాయత్ నగర్ లోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో ఏఐటీయూసీ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ తరపున సిపిఐ జాతీయ కార్యదర్శిగా ఎన్నికైనటువంటి పల్లా వెంకటరెడ్డికి సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం కార్మికులు తమ హక్కుల సాధనకై ఉద్యమిస్తూనే ఉన్నప్పటికీ అధికారంలో ఉన్నటువంటి పార్టీలు వారి రోదనలను వినటం లేదని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మిక వర్గాన్ని చైతన్యపరిచి పోరాట కార్యక్రమాల్లో రూపొందించడం ద్వారానే కేంద్ర ప్రభుత్వం చేస్తున్న శ్రమ ద్రోపిడిని అరికట్టడానికి వీలవుతుందని వారు వివరించారు.

అనేక పరిశ్రమలలో కనీస వేతనాలు అమలు కావడం లేదని కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి ప్రైవేటు పెట్టుబడిదారులకు అప్పజెప్పేందుకు ప్రయత్నాలు చేస్తున్నదని హైరెండ్ ఫైర్ సిస్టం తీసుకువచ్చి కార్మికులకు హక్కులు లేకుండా చేసేందుకు కుట్రలు పన్నుతున్నదని అలాంటి కుట్రను ఏఐటియుసి నాయకత్వంలో సాగనివ్వకుండా కార్మిక వర్గం చైతన్యం కావాలన్నారు.

దేశంలో మతం పేరుతో రాజకీయం చేస్తున్నటువంటి బిజెపి పార్టీ మెజార్టీ సంఖ్యలో శ్రమదోపిడికి గురి అవుతున్నటువంటి కార్మికులందరూ హిందువులే అనే విషయాన్ని ఎందుకు భైర్గతం చేయటం లేదని వారు డిమాండ్ చేశారు. కార్మికుల శ్రమను దోచుకునేందుకు అధికార పార్టీ పెట్టుబడిదారులు ఐక్యంగా ముందుకు నడుస్తున్నారని పేద కార్మిక వర్గాన్ని మతం పేరు చెప్పి శ్రమదోపిడికి గురిచేయుచున్నారని వారు పేర్కొన్నారు. ఏఐటియుసి చేసే అన్ని పోరాటాలలో కార్మిక వర్గ పార్టీ అయినటువంటి సిపిఐ పార్టీ తరపున పూర్తి సంఘీభావం తెలియజేస్తామని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్ ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజ్ ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ ఉపాధ్యక్షులు ఏసురత్నం కార్యదర్శులు బి వెంకటేశం ఎస్ విలాస్ సింగ్ నరసింహారావు పల్లా దేవేందర్ రెడ్డి ఓరుగంటి యాదయ్య వై భూమయ్య మేకల శ్రీనివాస్ ఎండి ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# పరిగికి 400 కెవిఎ సబ్ స్టేషన్ మంజూరు

## పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**ప్రజావినికిడి,(పరిగి):** పట్టణంలోని తన నివాసంలో పత్రిక సమావేశంలో డిసిసి అధ్యక్షులు%ఽ%ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి,మాట్లాడుతూ,గత కాంగ్రెస్ ప్రభుత్వంలో మంజూరు అయినటువంటి 400 కెవిఎ సబ్ స్టేషన్ ను గత టిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్ల ఇప్పటి వరకు పనులు కాలేకపోయాయి అని తెలిపారు. తాను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రంగాపూర్ వద్ద 400 కెవిఎ సబ్ స్టేషన్ మంజూరు అయ్యి స్థల సేకరణ గురించి ఆర్డర్ రావడం జరిగింది అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు.

ఉమ్మడి రాష్ట్రం కిరణ్ కుమార్ రెడ్డి, ముఖ్యమంత్రి గా ఉన్నపుడు పరిగి కి తన అభ్యర్థన మేరకు 400 కెవిఎ మంజూరు చేసిటువంటి విషయాని గుర్తు చేశారు. సుమారు 400 కోట్ల తో 400 కెవిఎ సబ్ స్టేషన్ నిర్మిస్తారని తెలిపారు. త్వరలో ఉపముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క,పరిగి కి విచ్చేసి 220 కెవిఎ సబ్స్టేషన్ వద్ద మరో 8 సబ్ స్టేషన్ లకు శంకుస్థాపన కార్యక్రమం ఉంటుంది అని తెలిపారు. అధికారులు స్థల సేకరణ గురించి పని చేస్తున్నారు అని తెలిపారు.

పరిగి నియోజకవర్గంలో ఇప్పటికే 220 కెవిఎ సబ్స్టేషన్ తో పాటు సోలార్,వింద్ లాంటి విద్యుత్ ఉత్పాదకత కేంద్రాలుగా ఉండి పరిగి ప్రాంతం విద్యుత్ ఉత్పత్తికి కేంద్రంగా భవిష్యత్తులో నిలుస్తుందని తెలిపారు. కిస్టాపూర్, తిరుమల పూర్,గండీడ్,చౌదర పల్లిలో 132 కెవిఎ స్టేషన్ల శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. గట్టుపల్లి,పూడూరు మండలం నస్కల్ పరిగి మండలం గూడూరు దోమ మండలం కొత్తపల్లి తాండ చౌడపూర్ మండల జాఫర్ పల్లి మండలం పరిగి గోవిందాపూర్ పరిగి మండలం రుసుంపల్లి,గడిర్యాల్ (పగిడ్యాల్)పై 6 సబ్ స్టేషన్ లు త్వరలో శంకుస్థాపన చేయబోతున్నామని తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పై వ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తుంది..

**ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.. -జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారం ప్రారంభం..**

**ప్రచారంలో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి..ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి..**






**ప్రజావినికిడి,(హైదరాబాద్):** కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలలో ఉన్న వ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తుందని జూబ్లీహిల్స్ ఉపఎన్నికలలో ప్రచారంలో ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ లో జరగనున్న ఉపఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దివంగత నేత మాగంటి గోపినాథ్ సతీమణి మాగంటి సునీత గెలుపు కొరకు జూబ్లీహిల్స్ లోని ఎల్లారెడ్డి గూడా కాలనీలలో ఉన్న ప్రజల వద్దకు వెళ్లి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్సి నవీన్ రెడ్డి ఎమాట్లాడుతూ జూబ్లీహిల్స్ లో ప్రజల నుండి బీఆర్ఎస్ పార్టీకి మరియు మాగంటి సునీత కు మంచి స్పందన వస్తుందని,కాంగ్రెస్ పాలనపై ప్రజలు విసిగి పోయారని గెలుపు బిఆర్ఎస్ పార్టీదేనని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. ఈ ప్రచారం మాజీ కార్పొరేటర్ మహేష్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అది మా కుటుంబ సమస్య

**చిన్న చిన్న పంచాయితీలుంటాయి సీతక్క, సురేఖ నాతో మాట్లాడారు సీఎంతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తా పొంగులేటి వివాదంపైటీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ వ్యాఖ్యలు**




హైదరాబాద్,**అక్టోబర్ 12, ప్రజావినికిడి**

మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, సీతక్క మధ్య వివాదం తమ కుటుంబ సమస్య అని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. కుటుంబం అన్నప్పుడు అన్నాచెల్లెళ్ల మధ్య చిన్న చిన్న పంచాయితీలు ఉంటాయని, ఈ విషయంపై మంత్రులు కొండా సురేఖ, సీతక్క తనతో మాట్లాడారని చెప్పారు. అయితే వారు ఫిర్యాదు చేసినట్లుగా కాకుండా.. అక్కడున్న సమాచారాన్ని మాత్రమే ఇచ్చారని తెలిపారు. దీనిపై తాను, సీఎం రేవంత్‌రెడ్డి కూర్చుని మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఆదివారం గాంధీభవన్‌లో మహేశ్‌కుమార్ గౌడ్ మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో ప్రజాస్వామ్యం ఉంటుందని, అధిష్ఠానానికి ఎవరైనా లేఖలు రాసే స్వేచ్ఛ ఉంటుందని చెప్పారు. సామాన్యుడి దగ్గర్నుంచి మంత్రుల వరకు ఎవరైనా వెళ్లి అర్జీలు పెట్టుకోవచ్చన్నారు. ఇక స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని పీసీసీ చీఫ్ అన్నారు. అందుకే జీవో 9పై హైకోర్టు ఇచ్చిన స్టే మీద సుప్రీంకోర్టు తలుపు తడుతున్నామని చెప్పారు. ప్రతిపక్షాల కుట్రలు, కుతంత్రాలకు భయపడేది లేదని, బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనక్కు తగ్గేది లేదని స్పష్టం చేశారు. పాత రిజర్వేషన్ ప్రకారం ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉన్నా.. నిర్వహించడం లేదని, బీసీలకు 42 శాతం రిజర్వేషనే తమకు ప్రాధాన్య అంశమని వెల్లడించారు. ఏడాది కిందట జరగాల్సిన ఎన్నికలను.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకే ఆపామని చెప్పారు. బీజేపీ, బీఆర్ఎస్.. బీసీ వ్యతిరేక పార్టీలు అని, బీసీల నోటికాడికి వచ్చిన కూడును కాలదన్నుతున్నాయని ఆరోపించారు.



# బెజవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులు

**ప్రజావినికిడి,(షాద్ నగర్):** నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి శ్రీమతి మాధవి జన్మదినం సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి బెజవాడ కనకదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు. వేద మంత్రాలతో వేద పండితుల ఆశీర్వాదం అందించారు.

# సంగారెడ్డి జిల్లా నూతన డీసీసీ నియామక ప్రక్రియలో భాగంగా ఏఐసీసీ సెక్రటరీ సాజ్జరీటాని కలసిన పర్స శ్యామ్ రావు




**ప్రజావినికిడి,(సంగారెడ్డి):** జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన నియామక ప్రక్రియలో భాగంగా జిల్లా ఇన్‌చార్జ్‌గా హాజరైన ఏఐసీసీ సెక్రటరీ సాజ్జరీటాని రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సంగారెడ్డి జిల్లా డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ రావు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసారు. సంగారెడ్డి పట్టణంలోని ప్రముఖ హోటల్‌లో జరిగిన జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘాల ముఖ్య నాయకుల సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్,జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు,టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి కూడా పాల్గొని సాజ్జరీటాని కలిశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం,స్థాయిలో కమిటీల పునర్వ్యవస్థీకరణ,మరియు రాబోయే ఎన్నికలకు పార్టీ వ్యూహంపై చర్చ జరిగింది. ఈ సమావేశంలో ఐఎన్టియుసీ అధ్యక్షులు కోల్కూరి నరసింహారెడ్డి,పీసీసీ ప్రధాన కార్యదర్శి చిన్న ముదిరాజ్,జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు మావిన్ గౌడ్, సదాశివపేట కౌన్సిలర్ అరుణ్,తెల్లాపూర్ నాయకులు అరుణ్ గౌడ్,సామ్రాట్ తదితరులు పాల్గొన్నారు.


# నెహ్రూ నగర్ కాలనీలో అంగనవాడి కేంద్రంలో పోలియో చుక్కలు





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** మునిసిపాలిటీలోనీ నెహ్రూనగర్ కాలనీలో ఉన్న అంగన్వాడి స్కూల్లో పోలియో చుక్కల కార్యక్రమంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన అంగన్వాడీ టీచర్స్ పద్మ,అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి చిన్నారికి భద్రత కవచం పోలియో చుక్కలు పోలియోమైలిటిస్ అనేది ఒకప్పుడు ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది చిన్నారుల జీవితాలను అంధకారంలోకి నెట్టిన భయంకరమైన అంటువ్యాధి. ఈ పోలియోవైరస్ కారణంగా వచ్చే వ్యాధి,ప్రధానంగా 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలను ప్రభావితం చేస్తుందని తెలిపారు. తీవ్రమైన సందర్భాలలో,ఇది శాశ్వత పక్షవాతం లేదా మరణానికి కూడా దారి తీస్తుందన్నారు. అయితే,ఈ భయంకరమైన వ్యాధిని అరికట్టడంలో పోలియో చుక్కలు ఒక అద్భుతమైన ఆయుధంగా నిలిచాయి అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ పద్మ,ఆశ వర్కర్ లలిత,కళావతి,రజిత, పాల్గొన్నారు.

# డిప్యూటీ కలెక్టర్ గా నియమితులైన అనుమిత్రను ఘనంగా సన్మానించిన బిజెపి శ్రేణులు



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** పట్టణంలోని క్రిస్టియన్ కాలనీకి చెందిన అడ్వకేట్ తెల్ల వెంట్రుకల అంజయ్య కుమార్తె అనుమిత్ర ఇటీవల నిర్వహించిన గ్రూప్1పరీక్షల్లో ఘనవిజయం సాధించి మహబూబ్ నగర్ డిప్యూటీ కలెక్టర్‌గా నియమితులై, సెప్టెంబర్ 27న విధుల్లో చేరిన సందర్భంలో షాద్ నగర్ ప్రాంతం గర్వించదగిన ఘనత సాధించింది. ఈ సందర్భంగా బీజేపీ షాద్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య,పట్టణ అధ్యక్షుడు కోరమోని హరిభూషణ్ పటేల్, ఆధ్వర్యంలో అనుమిత్రను శాలువాతో సన్మానించి,అభినందనలు తెలిపారు. అదేవిధంగా ఆమె తల్లిదండ్రులు అడ్వకేట్ తెల్లవెంట్రుకల అంజయ్య,కుంటబడి పాఠశాల ప్రధానోపాధ్యాయులుభాగ్య టీచర్ లకు కూడ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అందే బాబయ్య మాట్లాడుతూ,నిజమైన ఆనందం పిల్లలు ఎదిగినప్పుడు,వారి కృషి ఫలించి కుటుంబానికీ,ప్రాంతానికీ గౌరవం తెచ్చినప్పుడు లభిస్తుంది. అనుమిత్ర వంటి విద్యార్థులు యువతకు ఆదర్శం కావాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో షాద్ అందే బాబయ్య,కోరమోని హరిభూషణ్ పటేల్,మల్చల మురళి,జంబుల నరసింహ,కాసోజు శివ,కిరణ్ తదితరులు సన్మానించిన వారిలో ఉన్నారు.

## వాహనాలను తనిఖీ చేసిన సీఐ నర్సయ్య..






**ప్రజావినికిడి,(కొత్తూరు):** మున్సిపాలిటీ పరిధిలోని నాట్కో వై జంక్షన్ వద్ద వాహనాలను సీఐ నర్సయ్య,ఎస్సై సత్యశిలరెడ్డి ఆదివారం తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా సీఐ నర్సయ్య మాట్లాడుతూ, వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని అన్నారు.మైనర్లకు వాహనాలను తల్లిదండ్రులు ఇవ్వవద్దని,అలాగే సరైన పత్రాలు లేని వాహనాలను,నంబర్ ప్లేట్లు లేకుండా రోడ్డు పై నడిపిస్తే సీజ్ చేస్తామని తెలిపారు.అలాగే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని,వాహనాలకు ఉన్న పెండింగ్ చలాన్లు కట్టివేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై సత్య శిలరెడ్డి,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

### ఐదు సంవత్సరాలలోపు చిన్నారులకు పోలియో చుక్కలు



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**నేటి సమాజంలో పోలియోను నిర్మూలించడం కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ఆర్టీసీ బస్ స్టాండ్ ఆవరణలో ప్రభుత్వ వైద్యాధికారుల ఆధ్వర్యంలో చిన్నారులకు పోలియో చుక్కలను వేసిన, షాద్ నగర్ గ్రేడ్ వన్ శాఖ గ్రంథాలయ అభివృద్ధి కమిటీ వైస్ చైర్మన్ నక్క బాల్ రాజ్ యాదవ్,ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ విజయ లక్ష్మి,మోటివేటర్ జక్కుల శ్రీనివాస్ యాదవ్,నేతలు అగ్గనూర్ బస్వ%శీ%,చెంది తిరుపతి రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్,కొప్పునూరి ప్రవీణ్,యాదగిరి యాదవ్,మాధవలు యాదవ్,జయ ప్రకాష్,గంగాధర్, సీతారాం ప్రభు, అనిల్,రాజు నాయక్, శ్రీనివాస్,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ బస్టాండ్ లో చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన ఎమ్మెల్యే శంకర్..





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**ఈ సమాజంలో పోలియోను నిర్మూలించడం కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ఆర్టీసీ బస్ స్టాండ్లో చిన్నారులకు పోలియో చుక్కలను వేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్,డిఎం అండ్ హెచ్ ఓ విజయ లక్ష్మి,నేతలు అగ్గనూర్ బస్వ%శీ%,చెంది తిరుపతి రెడ్డి,కృష్ణారెడ్డి,కరుణాకర్,కొప్పునూరి ప్రవీణ్, నక్క బలరాజ్,యాదిగిరి యాదవ్,మాధవలు యాదవ్,ముబారక్ అలీ ఖాన్,ఖదీర్,జయ ప్రకాష్,రవితేజ,బాల గంగ దర్ తిలిక్,సీతారాం ప్రభు,అనిల్,రాజు నాయక్,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పథసంచలన్

### శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా షాద్‌నగర్‌లో భారీ ప్రదర్శన





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా షాద్‌నగర్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం పథసంచలన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పట్టణంలో జరిగిన ఈ భారీ ప్రదర్శనలో స్వయంసేవకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. జగన్నాథ్ బస్తీ,శివ మారుతి బస్తీ పరిధిలోని కార్యకర్తలు 7వ వార్డులోని ఆనంద్ నగర్ కాలనీ పార్క్ నుండి సంచలనం మొదలు పెట్టారు. అదేవిధంగా జానంపేట, అంబేద్కర్,రామ్ మందిర్ బస్తీ పరిధిలోని కార్యకర్తలు స్టేడియం గ్రౌండ్ నుండి తమ సంచలనాన్ని ప్రారంభించారు.ఇరువైపుల నుండి వచ్చిన కార్యకర్తలు షాద్‌నగర్ పట్టణంలోని శివాజీ చౌక్ వద్ద ఏకమై, అక్కడి నుండి ప్రధాన వీధి,పాత జాతీయ రహదారి,ముఖ్య కూడలి అయిన పరిగి రోడ్డు మీదుగా క్రమశిక్షణతో ప్రదర్శన నిర్వహించారు.ఈ పదసంచలన్ పరిగి రోడ్డులోని మల్లికార్జున కాలనీ పార్క్ వరకు కొనసాగింది. పథసంచలన్ సందర్భంగా కాలనీల వీధుల్లో వెళుతున్న ఆర్ఎస్ఎస్ కార్యకర్తలపై స్థానికులు,ప్రజలు పలుచోట్ల పూల వర్షం కురిపించి స్వాగతం పలికారు.సంచలన్ అనంతరం మల్లికార్జున కాలనీ పార్క్ మైదానంలో జరిగిన కార్యక్రమంలో నగర ప్రముఖ్ నాగిళ్ల ప్రభాకర్ మాట్లాడుతూ, ఆర్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం,సంఘ్ శతాబ్ది ఉత్సవాల ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా షాద్‌నగర్ పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## పార్టీ బలోపేతం లక్ష్యంగా డీసీసీ అధ్యక్షుడి ఎంపిక

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**స్టేషన్ ఘన్ పూర్ లో నిర్వహించిన కార్యకర్తల అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఉప ముఖ్య మంత్రి, స్థానిక శాసన సభ్యులు కడియం శ్రీహరి,అబ్జర్వర్లు**





**ప్రజావినికిడి,(స్టేషన్ ఘనపూర్):**కాంగ్రెస్ పార్టీ సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నూతన డీసీసీ అధ్యక్షుల నియామక ప్రక్రియలో భాగంగా స్టేషన్ ఘనపూర్ లో నిర్వహించిన ప్రెస్ మీట్ అభిప్రాయసేకరణ కార్యక్రమంలో ఏఐసీసీ అబ్జర్వర్ శ్రీ దేబాసిస్ పట్నాయక్,పీసీసీ అబ్జర్వర్ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, డీసీసీ అధ్యక్షుడి ఎంపిక ప్రజాస్వామ్య బద్దంగా,అందరి అభిప్రాయం మేరకు జరుగుతుందని పేర్కొన్నారు.రాష్ట్రంలో జరుగుతున్న డీసీసీ ఎంపికలో ప్రక్రియలో అన్ని వర్గాలకు సముచిత స్థానం దక్కుతుంది అన్నారు.పార్టీ శ్రేయస్సు కోసం పని చేసే వ్యక్తికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో పీసీసీ కోఆర్డినేటర్లు ఎండి.అవేజ్,శ్రీకాంత్ యాదవ్,డీసీసీ అధ్యక్షులు,మాజి శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాపరెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ లు,డైరెక్టర్లు మండల అధ్యక్షులు,బ్లాక్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుతదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి నియోజకవర్గంలో నిర్వహించిన కార్యకర్తల అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





**ప్రజావినికిడి,(పాలకుర్తి):**డిసిసి అధ్యక్షుడి ఎన్నిక కోసం అధిష్టానం చేపట్టిన "సంఘటన్ సృజన్ అభియాన్ తెలంగాణ" కార్యక్రమంలో భాగంగా ఆదివారం జిల్లాలో రెండో రోజు కొనసాగింది.జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం రోజు సాయంత్రం పాలకుర్తి నియోజకవర్గంలో విజయవంతంగా ముగిశాయి.ఈ సందర్భంగా అబ్జర్వర్లు మీడియా సమక్షంలో డీసీసీ అధ్యక్ష పదవికి దరఖాస్తు ఫారమ్‌ను విడుదల చేశారు.ఈ సందర్భంగా అబ్జర్వర్లు స్థానిక నాయకులతో ముఖాముఖిగా చర్చించి,డీసీసీ అధ్యక్ష పదవికి ఆసక్తి గల అభ్యర్థుల అభిప్రాయాలు, సూచనలను సేకరించారు.ఈ కార్యక్రమంలో ఏఐసీసీ అబ్జర్వర్ దేబాసిస్ పట్నాయక్,టీపీసీసీ అబ్జర్వర్ షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్,స్థానిక శాసనసభ్యులు యశస్విని రెడ్డి,జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి,టీపీసీసీ ప్రతినిధులు ఎం.డి.అవేజ్,శ్రీకాంత్ యాదవ్,మండల,పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,అనుబంధ సంఘాల ప్రతినిధులు,జిల్లా స్థాయి నాయకులు భారీగా పాల్గొన్నారు.

## రిలయన్స్ జ్యూయెల్స్ బ్రాండ్ అంబాసిడర్లుగా బాలీవుడ్ నటి రవీనా టాండన్ రషా టాండన్..

**ప్రజావినికిడి, (హైదరాబాద్):** భారతదేశంలో అత్యంత నమ్మకమైన జ్యూయెలరీ బ్రాండ్లలో ఒకటైన రిలయన్స్ జ్యూయెల్స్ కొత్త ఫెస్టివ్ కలెక్షన్ తో ఈ పండుగ సీజన్ ను ప్రారంభించింది.ఈ సందర్భంగా ఈ బ్రాండ్ బాలీవుడ్ అగ్రశ్రేణి నటీమణులు రవీనా టాండన్,ఆమె కుమార్తె రషా టాండ నీలను తమ మొట్టమొదటి బ్రాండ్ అంబాసిడర్లుగా నియమించుకుంది.ఈ తల్లీకుమార్తెల జోడీ ఒకవైపు వారసత్వం, మరోవైపు ఆధునికత కలబోతలను ప్రతిబింబిస్తుంది.తమ నగలతో భారతీయులు ఎంత సంబంధం కలిగి ఉంటారో చూపిస్తుంది. రిలయన్స్ జ్యూయెల్స్ తో వారి అనుబంధాన్ని తరతరాలుగా పంచుకుంటూ వారసత్వ నగలను పదిలంగా గుండెకు హత్తుకుంటారు.అదే సమయంలో ఆధునిక డిజైన్లను నేటి జీవనశైలికి తగినట్లు స్వీకరిస్తారు.ఈ ఆవిష్కరణ సందర్భంగా రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ గ్రూప్ సీఎంఓ గాయత్రీ యాదవ్ మాట్లాడుతూ, "భారతీయులు ఎప్పుడూ బంగారంతో ఎంతో అనుబంధం కలిగి ఉంటారనీ,మన సంప్రదాయాలు, మైలురాళ్లు,గుర్తింపు అన్నీ అదే అన్నారు.కొత్త శైలి వచ్చే కొద్దీ చాలా నగలు మన సొంత ఎక్స్ప్రెషన్లకు సరిపోవని,కొత్త దీపావళి కలెక్షన్ సమకాలీన విలువలను కాలాతీత సంప్రదాయాలతో కలిసి ఉంటుందనీ వెల్లడించారు.రవీనా టాండన్,ఆమె కుమార్తె రషాలను బ్రాండ్ అంబాసిడర్ గా నియమించుకున్నట్లు వెల్లడించారు.



## కార్తీక్ లైవ్ ప్రకటించిన ట్రైబ్ వెబ్ ఎంటర్టైన్మెంట్

**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):**

కార్తీక్ లైవ్ తో అభిమానులకు లైవ్ మ్యూజిక్ మాయాజాలాన్ని అందించడానికి ట్రైబ్వైబ్ ఎంటర్టైన్మెంట్ సిద్ధంగా ఉందని పేర్కొంది.ఈ 10 నగరాల మహోత్సవం అనేది ప్రశంసలు పొందిన గాయకుడు,స్వరకర్త కార్తీక్ వేదికపైకి తిరిగి రావడాన్ని సూచిస్తుంది.తన చార్ట్-టాపింగ్ హిట్లను, మనస్సును కదిలించే ప్రదర్శనలను ఇది ప్రేక్షకులకు నేరుగా అందిస్తుంది.బుక్ మై షోఎంటర్ప్రైజ్ అయిన ట్రైబ్వైబ్ ఎంటర్టైన్మెంట్ నిర్మించి, ప్రమోట్ చేస్తున్న ఈ పర్యటన 2025 నవంబర్ 30 నుండి దక్షిణ భారతదేశంలోని పది నగరాలను కవర్ చేస్తుంది..తిరుపతి, వైజాగ్, కోయంబత్తూర్, కొచ్చిన్,రాజ మండ్రి, బెంగళూరు, హైదరాబాద్, విజయవాడ,చెన్నై, మధురై,వరంగల్.ఈ పర్యటన టిక్కెట్ల అమ్మకాలు ఇప్పుడు ప్రత్యేకంగా భారతదేశంలోని ప్రముఖ వినోద గమ్యస్థానమైన బుక్ మై షో లో అందుబాటులో ఉన్నాయనీ పేర్కొంది. నేపథ్య గాయకుడిగా తన వృత్తి జీవితాన్ని ప్రారంభించిన కార్తీక్, తమిళం,తెలుగు, కన్నడ,మలయాళం, ఒడియా,బెంగాలీ, మరాఠీ,హిందీతో సహా 15 ప్లస్ భారతీయ భాషలలో 8,000 కంటే ఎక్కువ పాటలకు తన గాత్రాన్ని అందించి, భారతదేశంలోని అత్యంత బహుముఖ ప్రజ్ఞాశాలి నేపథ్య గాయకులలో ఒకరిగా ఎదిగారు.



# పుంజుకున్న రియల్ రంగం

**రాష్ట్రంలో నిర్మాణ రంగ వృద్ధిరేటు**

**11.97 శాతం పెరుగుదల**

**మూడు నెలల్లో ఏఐ సిటీకి భూమి పూజ**

**: ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**




**హైదరాబాద్ అక్టోబర్ 12, ప్రజావినికిడి**

తెలంగాణ రియల్ ఎస్టేట్ రంగం 2024-25లో గణనీయమైన వృద్ధి రేటు సాధించిందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలెప్ మెంట్ కౌన్సిల్(నారెడ్కో) తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో హైటెక్స్‌లో నిర్వహిస్తున్న '15వ నారెడ్కో తెలంగాణ ప్రాపర్టీ షో'లో ఆయన ఆదివారం పాల్గొని ప్రసంగించారు. '2024-25లో రియల్ ఎస్టేట్, వ త్తిపరమైన సేవల రంగం 15.4 శాతం వ ద్ధి రేటును నమోదు చేసింది. 11.97 శాతం వ ద్ధి రేటుతో నిర్మాణ రంగం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు రూ.80వేల కోట్లకు పైగా సమకూర్చింది. స్టేట్ సర్వీసెస్ జీఎస్ డీపీలో ఈ రెండు రంగాల వాటానే 24.9 శాతంగా ఉంది' అని అన్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాల పరిధిలో 2024 సెప్టెంబర్‌లో రూ.2,820 కోట్ల విలువైన 4,903 ఇండ్ల రిజిస్ట్రేషన్లు జరిగాయన్నారు. గతేడాదితో పోల్చితే 35 శాతం అధికమని చెప్పారు. సెప్టెంబర్‌లో రూ.కోటిపైన విలువైన ఆస్తుల రిజిస్ట్రేషన్లలో 151 శాతం, మొత్తం విక్రయాల్లో విలువ పరంగా వీటి వాటానే 53 శాతంంగా ఉందని చెప్పారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ కుదేలయ్యిందంటూ దుష్ప్రచారం చేస్తున్న వారికి ధీటైన సమాధానమే ఈ గణాంకాలని పేర్కొన్నారు. 'ఇండియాలో వ్యవసాయం తర్వాత ఎక్కువ మంది రియల్ ఎస్టేట్ రంగంలోనే ఉపాధి పొందుతున్నారు. అయితే%ా% అభివృద్ధి చెందిన దేశాల జీడీపీలో స్థిరాస్తి రంగ వాటా సగటున 10 నుంచి 15 శాతం కాగా, చైనాలో అత్యధికంగా 23నుంచి 25 శాతం వరకుంది. మన దేశంలో ఇది 6 శాతం నుంచి 8 శాతమే. ఇది మరింత పెరగాల్సిన అవసరముంది' అని శ్రీధర్‌బాబు అభిప్రాయపడ్డారు. 'ఎలివేటెడ్ కారిడార్లు, మెట్రో ఫేజ్ 2, ఫ్యూచర్ సిటీ, మూసీ సుందరీకరణ, రీజినల్ రింగ్ రోడ్డు తదితర ప్రతిష్టాత్మక ప్రాజెక్టులతో తెలంగాణ రూపురేఖలు మారిపోనున్నాయి. డిసెంబర్ నాటికి 'ఫ్యూచర్ సిటీ'లో జోనలైజేషన్ ప్రక్రియను పట్టలెక్కించాలనే పట్టుదలతో ఉన్నాం. అక్కడే 200 ఎకరాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయనున్న ఏఐ సిటీకి మూడు నెలల్లోనే భూమి పూజ చేయబోతున్నాం' అని వివరించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్న రియల్ ఎస్టేట్ రంగానికి ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నారెడ్కో తెలంగాణ ప్రతినిధులు విజయసాయి మేక, కాళీ ప్రసాద్ దామెర, డా.లయన్ కిరణ్, కె.శ్రీధర్ రెడ్డి, ఆర్.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం జేఏసీ ఏర్పాటు...

## చైర్మన్ గా ఆర్.కృష్ణయ్య

**న్యాయం కోసం ఈ నెల 18న రాష్ట్రవ్యాప్త బంద్‌కు పిలుపు**

**చట్టసభల్లో బిల్లు పెట్టేవరకు పోరాటం ఆగదని కృష్ణయ్య స్పష్టీకరణ**



**హైదరాబాద్ అక్టోబర్ 12, ప్రజావినికిడి**

తెలంగాణలో వెనుకబడిన తరగతుల (బీసీ) హక్కుల సాధన ఉద్యమం కొత్త రూపు సంతరించుకుంది. రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్లను సాధించడమే ఏకైక లక్ష్యంగా బీసీ సంఘాలన్నీ ఏకతాటిపైకి వచ్చి 'తెలంగాణ బీసీ జేఏసీ' (జాయింట్ యాక్షన్ కమిటీ)ని ఏర్పాటు చేశాయి. ఈ ఐక్య కార్యాచరణ కమిటీకి చైర్మన్‌గా సీనియర్ నేత ఆర్. కృష్ణయ్య, వైస్ చైర్మన్‌గా వీజీ నారగోని ఏకగ్రీవంగా నియమితులయ్యారు. వీరితో పాటు మరో ఆరుగురు కీలక సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన ఈ సమావేశంలో జేఏసీ చైర్మన్ ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ, బీసీల హక్కుల కోసం ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేయనున్నట్లు ప్రకటించారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లపై కోర్టు ఏ కారణంతో స్టే ఇచ్చిందో స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రకటన వెలువడ్డాక స్టే ఇవ్వడం సరికాదని అభిప్రాయపడ్డారు. బీసీలకు జరుగుతున్న అన్యాయానికి నిరసనగా ఈ నెల 18న రాష్ట్రవ్యాప్త బంద్‌కు ఆయన పిలుపునిచ్చారు. "గత 76 ఏళ్లుగా బీసీలు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారు. ఇప్పుడు దానికి అవమానం కూడా తోడైంది. మా హక్కుల కోసం చట్టసభల్లో బిల్లు ప్రవేశపెట్టే వరకు ఈ ఉద్యమాన్ని ఆపే ప్రసక్తే లేదు" అని ఆర్. కృష్ణయ్య స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉద్యమం బలంగా జరిగితే కేంద్ర ప్రభుత్వంపై కూడా ఒత్తిడి పెరుగుతుందని ఆయన అన్నారు. బీసీ సమాజం ఐక్యంగా నిలబడి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు బీసీ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జేడీయూ, బీజేపీ చెరో 101 స్థానాల్లో పోటీ

**బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు కుదిరిన ఎన్‌డీఏ సీట్లు పంపకం**

**ఎల్‌జేపీకి 29, ఆర్‌ఎల్‌ఎం, హెచ్‌ఎంలకు చెరో ఆరు స్థానాలు**

**సీట్ల పంపకాలపై నేడు ప్రతిపక్ష పార్టీల సమావేశం**



పాట్నా : బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార ఎన్‌డీఏ భాగస్వామ్య పార్టీల మధ్య సీట్ల పంపకాలు పూరయ్యాయి. బీహార్‌లోని 243 అసెంబ్లీ స్థానాలకు సీట్ల షేరింగ్ ఫార్ములా ఖరారైంది. ఆదివారం నాడిక్కడ జరిగిన ఉన్నత స్థాయి సమావేశం అనంతరం అధికారిక ప్రకటన వెలువడింది. కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అధికారికంగా సామాజిక మాధ్యమంలో ఇందుకు సంబంధించిన వివరాలు ప్రకటించారు. అలాగే ఆర్‌ఎల్‌ఎం చీఫ్ ఉపేంద్ర కుష్వాహా కూడా ఎక్స్‌లో సీట్ల పంపకం తుది ఒప్పందాన్ని ధ్రువీకరించారు. బీహార్ అసెంబ్లీ సీట్ల మొత్తం సంఖ్య 243 కాగా.. బీజేపీ, జనతాదళ్ యునైటెడ్ (జేడీయూ) చెరో 101 సీట్లలో పోటీ చేయనున్నాయి. అలాగే భాగస్వామ్య పార్టీలైన లోక్ జన్ శక్తి (ఎల్‌జేపీ)కి 29 సీట్లు కేటాయించారు.

కేంద్ర మంత్రి, మాజీ ముఖ్యమంత్రి జితిన్ రామ్ మాంఝీ నేతృత్వంలోని హిందుస్థాన్ అవామీ మోర్చా (హెచ్‌ఎంఎస్)కు ఆరు సీట్లు, కేంద్ర మాజీ మంత్రి ఉపేంద్ర కుష్వాహా నేతత్వంలోని రాష్ట్రీయ లోక్ మోర్చా (ఆర్‌ఎల్‌ఎం)కు ఆరు సీట్లు కేటాయించారు. ఎన్‌డీఏ భాగస్వామ్య పక్షాలు ఈ కేటాయింపులను స్వాగతించినట్లు కూటమి నేతలు వెల్లడించారు. తమ కూటమి బీహార్‌లో తిరిగి అధికారం చేపట్టగలదనే ధీమాను వ్యక్తం చేశారు. బీహార్‌లోని ఎన్‌డీఏ సీట్ల పంపకాల ఒప్పందం స్నేహపూర్వక వాతావరణంలో కుందరిందని, కూటమి విజయం కోసం బలంగా ఉందని జేడీయూ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజరు కుమార్ ఝా తెలిపారు. ఎన్‌డీఏ భాగస్వామ్య నేతలు ఐక్యత, పరస్పర గౌరవం స్ఫూర్తితో సీట్ల భాగస్వామ్యాన్ని ఖరారు చేశామని ఉపేంద్ర కుష్వాహా తెలిపారు.

**వంద స్థానాల్లో ఎంఐఎం పోటీ**

బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం వంద స్థానాల్లో పోటీ చేయనుంది. ఇండియా బ్లాక్‌తో కలిసి పోటీ చేసేందుకు యత్నించిన ఎంఐఎం, ఒంటరి పోరుకు సిద్ధపడింది. దాదాపు వంద స్థానాల్లో పోటీ చేసేందుకు యోచిస్తున్నట్టు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ సంఖ్య గత ఎన్నికల్లో పోటీ చేసిన సంఖ్య కంటే ఐదు రెట్లు ఎక్కువగా ఉంది. బీహార్‌లో మూడో పత్యామ్నాయం నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఎంఐఎం బీహార్ రాష్ట్ర అధ్యక్షుడు అఖ్తరుల్ ఇమాన్ తెలిపారు.

**నేడు ప్రతిపక్ష ఇండియా బ్లాక్ చర్చలు**

బీహార్‌లోని ప్రతిపక్ష 'మహాఘట్‌బంధన్' నేడు సీట్ల పంపకాన్ని ఖరారు చేసే అవకాశం ఉంది. అలాగే ఈ వారం ఉమ్మడి మ్యానిఫెస్టోతో పాటు అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉంది. ఆర్‌జేడీ, కాంగ్రెస్ మధ్య చర్చలు జరుగుతున్నాయని, ఆర్‌జేడీకి చెందిన లాలూ ప్రసాద్, తేజస్వి యాదవ్ దేశ రాజధానిలో ఉన్నందున వారి నాయకత్వం సోమవారం సమావేశం కావచ్చని ఆయా వర్గాలు తెలిపాయి. అలాగే మహాఘట్‌బంధన్‌లో భాగమైన వికాశీల్ ఇన్సాన్ పార్టీ (వీపీఐ) అధ్యక్షుడు ముకేశ్ షహాని కూడా ఢిల్లీకి చేరుకున్నారు. "కాంగ్రెస్ అధ్యక్షుడు బీహార్‌లోని అన్ని సంకీర్ణ భాగస్వామ్య పార్టీలతో మాట్లాడుతున్నారు. కాంగ్రెస్, ఇతర పార్టీలు తాము బలంగా ఉన్నాయని భావిస్తున్న కొన్ని స్థానాల్లో అభ్యర్థులను నిర్ణయించడానికి తుది చర్చ జరుగుతోంది. కాంగ్రెస్ అధ్యక్షుడు గత రెండు రోజులుగా బీహార్‌లోని అన్ని రాజకీయ నాయకులతో మాట్లాడుతున్నారు" అని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ అన్నారు.


ఆర్‌జేడీ, కాంగ్రెస్ నాయకత్వాల మధ్య చర్చలు కూడా కొనసాగుతున్నాయని, సోమవారం రెండు ప్రధాన పార్టీల నాయకులు కూడా సమావేశం కావచ్చని ఆయన అన్నారు. " మహాఘట్‌బంధన్" లో కొంతమంది కొత్త భాగస్వాములకు సీట్లు సర్దుబాటు చేయాల్సి ఉంది. సీట్ల పంపకాలలో కూడా వారిని సర్దుబాటు చేసుకోవాలి" అని అన్నారు. "రాబోయే రెండు, మూడు రోజుల్లో అన్ని సీట్లను ఖరారు చేసి ప్రకటిస్తాం" అని ఆయన అన్నారు. గత బీహార్ ఎన్నికల్లో కాంగ్రెస్ 70 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేసి 19 స్థానాల్లో విజయం సాధించగా, ఆర్‌జేడీ 144 స్థానాల్లో పోటీ చేసి 75 స్థానాల్లో విజయం సాధించింది. షెడ్యూల్ ప్రకారం, బీహార్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ రెండు విడతలుగా నవంబర్ 6, 11 తేదీల్లో జరుగనున్నాయి. నవంబర్ 14న ఫలితాలు వెలువడతాయి.

# మిత్రబృందంపై మృత్యుపంజా

**రోడ్డు ప్రమాదంలో నలుగురు దుర్మరణం.. కారును ఢీకొన్న పలు వాహనాలు**

**మృతుల్లో ఇటీవలే పెళ్లైన, 31న పెళ్లి కావాల్సిన ఇద్దరు యువకులు**

**కర్ణాటకలోని హొసూరు సమీపంలో ఘటన**



హొసూరు(క్రైం), **అక్టోబర్ 12, ప్రజావినికిడి**

ఐదునెలల క్రితం పెళ్లి చేసుకున్న మిత్రుడు కెనడా నుంచి వస్తున్నాడని... తీసుకువచ్చేందుకు మిత్రబృందం విమానాశ్రయానికి వెళ్లింది. వారిలో ఈనెల 31న పెళ్లి కావలసిన యువకుడు కూడా ఉన్నాడు. అంతా ఆనందంగా తిరిగి వస్తుండగా రోడ్డుప్రమాద రూపంలో మృత్యువు వారిని కాటేసింది. వీరు ప్రయాణిస్తున్న కారును ఒక లారీతో పాటు పలు వాహనాలు ఢీకొనడంతో నలుగురూ అక్కడికక్కడే మృతిచెందారు. కర్ణాటక రాష్ట్రం హొసూరు సమీపంలోని గోపసంద్రం వద్ద బెంగళూరు-చెన్నై జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారుజామున ఈ ఘోర రోడ్డుప్రమాదం చోటుచేసుకుంది. తమిళనాడులోని ఈరోడ్ జిల్లాకు చెందిన మదన్‌కుమార్ (27) ఐటీ ఉద్యోగి. ఇతడికి ఐదు నెలలక్రితం వివాహమైంది. దీపావళి సెలవుల కోసం కెనడా నుంచి వచ్చాడు. అతడిని తీసుకొచ్చేందుకు తమిళనాడులోని సేలం ప్రాంతం ఓమలూరుకు చెందిన ముగిలన్ (30), బెంగళూరులోని చిక్కనాగమంగల ప్రాంతానికి చెందిన మణివణ్ణన్ (27), గోకుల్ (28) వెళ్లారు. అంతా కలిసి కారులో ఈ రోడ్‌వైపు బయల్దేరారు. గోపసంద్రం వద్ద వ్యాన్ అడ్డు రాడంతో కారు సడన్ బ్రేక్ వేసి ఆపారు. ఆ సమయంలో వెనకే వేగంగా వస్తున్న లారీ వీరి కారును ఢీకొంది. వెనుక వచ్చిన మరో 3, 4 వాహనాలు కూడా ఢీకొన్నాయి. దీంతో కారు నుజ్జునుజ్జయింది. అందులోని నలుగురు యువకులు చనిపోయా రు. ప్రమాద సమయంలో కారును మణివణ్ణన్ డ్రైవింగ్ చేస్తున్నాడు. ఇతడు యూపీఎస్‌సీ పరీక్షలు రాసి ఫలితాల కోసం వేచిచూస్తుండేవాడు. ఈనెల 31న పెళ్లి జరగాల్సి ఉంది. ముగిలన్, గోకుల్ కూడా టెకీలే.

# వచ్చే ఐదేళ్లలో 40 లక్షల ఎఐ ఉద్యోగాలు..!

**హైదరాబాద్ అక్టోబర్ 12, ప్రజావినికిడి**



ప్రపంచవ్యాప్తంగా ఐటి రంగంలో కీలక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ప్రధానంగా ఎఐ, ఆటోమేషన్ జోరుతో నిన్న మొన్నటివరకూ సేఫ్ అనుకున్న ఐటి ఉద్యోగాలు కాస్తా ఆవిరవుతున్నాయి. భారత్‌లో ఎఐ ఉద్యోగాలపై నీతి ఆయోగ్ అంచనాలను వెల్లడించింది. 2030 నాటికి అంటే వచ్చే ఐదేళ్లలోనే భారత్‌లో 40 లక్షల ఎఐ ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయని నీతి ఆయోగ్ ఆదివారం వెల్లడించింది. ముఖ్యంగా టెక్, కస్టమర్ ఎక్స్ పీరియన్స్ రంగాల్లోనే ఎక్కువ ఉద్యోగాలను ఎఐ సృష్టించబోతున్నట్లు తెలిపింది. నీతి ఆయోగ్ సిఇఒ బివిఆర్ సుబ్రమణ్యం ఈ వివరాలు వెల్లడించారు. నాస్కామ్ బిసిజితో కలిసి ఈ నివేదిక తయారు చేసింది. 2035 నాటికి భారత్ ఎఐ రంగంలో గ్లోబల్ హబ్ గా మారబోతోందని ఈ నివేదికలో తెలిపారు. ఎఐ దూకుడు కారణంగా క్వాలిటీ అష్యూరెన్స్ ఇంజనీర్లు, లెవెల్ 1 సపోర్టింగ్ ఏజెంట్ల వంటి ఉద్యోగాలకు ముప్పు పొంచి ఉందని ఈ నివేదిక వెల్లడించింది. ప్రస్తుతం వివిధ రంగాల్లో ఎఐ నైపుణ్యాల వృద్ధి, ఆవిష్కర ణలు జరగకపోతే ఉద్యోగాలకు ముప్పు తప్పదని హెచ్చరించింది. ఇవి జరిగితే మాత్రం జాతీయ స్థాయిలో ఆయా ఉద్యోగులు ఆస్తులుగా మార తారని తెలిపింది. ఎఐ దూకుడు కారణంగా టెక్నికల్, ఇంజనీరింగ్ విభాగాల్లో పెనుమార్పులు తథ్యమని చెబుతోంది. ఏఐ కారణంగా ఎఐ ఇంజనీర్, మెషిన్ లెర్నింగ్ ఇంజనీర్, డేటా సైంటిస్ట్, డేటా ఇంజనీర్, రోబోటిక్స్ ఇంజనీర్, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ ఇంజనీర్ వంటి ఉద్యోగాల రాక పెరగనుందని నీతి ఆయోగ్ నివేదిక చెబుతోంది. వీటితో పాటు కొత్త ఉద్యోగాలైన ఎఐ ప్రాంప్ట్ ఇంజనీర్స్, ఎఐ ఎథిక్స్ స్పెషలిస్ట్, ఎఐ ట్రైనర్స్, ఎఐ ప్రొడక్ట్ మేనేజర్స్, ఎఐ కస్టమర్ ఎక్స్ పీరియన్స్ స్పెషలిస్ట్, ఎఐ లిటరసీ ట్రైనర్స్, స్పెషలిస్ట్, ఎఐ హెల్త్ కేర్ స్పెషలిస్ట్, సైబర్ సెక్యూరిటీ ఎనలిస్ట్ వంటివి కూడా రాబోతున్నట్లు వెల్లడించింది.

# జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థిగా దీపక్‌రెడ్డి?

**పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ భేటీలో నిర్ణయం**

**పార్టీ పార్లమెంటరీ బోర్డు ఆమోదముద్ర!**

**ఏ క్షణమైనా ప్రకటన వెలువడే అవకాశం**



న్యూఢిల్లీ, **అక్టోబర్ 12, ప్రజావినికిడి**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ అభ్యర్థిగా దీపక్‌రెడ్డి పేరును పార్టీ జాతీయ నాయకత్వం ఎంపిక చేసినట్టు సమాచారం. ఆదివారం ఢిల్లీలో జరిగిన బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోగా, పార్టీ పార్లమెంటరీ బోర్డు ఆమోద ముద్ర వేసినట్టు తెలిసింది. జూబ్లీహిల్స్‌లో పోటీ కోసం దీపక్‌రెడ్డి, కీర్తిరెడ్డి, పద్మ పేర్లతో కూడిన జాబితాను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు శనివారమే పార్టీ జాతీయ నాయకత్వానికి అందించారు. ఆదివారంజరిగిన కేంద్ర ఎన్నికల కమిటీ భేటీలో దీనిపై చర్చించారు. నియోజకవర్గంలో లక్ష మంది ముస్లిం ఓటర్లు ఉన్న నేపథ్యంలో.. బీజేపీ నుంచి ఎవరిని పోటీపెడితే బాగుంటుందన్న దానిపై కసరత్తు చేసినట్టు తెలిసింది. హైదరాబాద్ లోక్‌సభ స్థానంలో పోటీచేసిన మాధవీలత అభ్యర్థిత్వం అంశం కూడా ప్రస్తావనకు వచ్చినట్టు సమాచారం. తర్వాత ఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో ప్రధాని మోదీ అధ్యక్షతన ఆదివారం జరిగిన బీజేపీ పార్లమెంటరీ బోర్డు సమావేశం జరిగింది. ఇందులోనూ దీపక్‌రెడ్డి వైపే మొగ్గుచూపినట్టు తెలిసింది. ఏక్షణమైనా ప్రకటన చేయవచ్చని పార్టీవర్గాలు వెల్లడించాయి.

## రెండో టెస్టు: వెస్టిండీస్ ఎదురీత..

# పట్టుబిగించిన భారత్



న్యూఢిల్లీ: భారత్‌తో ఢిల్లీ వేదికగా జరుగుతున్న రెండో, చివరి టెస్టులో వెస్టిండీస్ ఎదురీదుతోంది. తొలి ఇన్నింగ్స్‌లో విండీస్ 248 పరుగులకే కుప్పకూలింది. దీంతో 270 పరుగులు వెనుకబడి ఫాలో ఆన్ ఆడక తప్పలేదు. అయితే రెండో ఇన్నింగ్స్‌లో విండీస్ మెరుగైన బ్యాటింగ్‌ను కనబరుస్తోంది. ఒక దశలో 35 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో చిక్కుకున్న విండీస్‌ను జాన్ కాంప్‌బెల్, షాయ్ హోప్‌లు ఆదుకున్నారు. ఇద్దరు భారత బౌలర్లను దీటుగా ఎదుర్కొంటూ విండీస్ ఇన్నింగ్స్‌ను పటిష్ట పరిచారు. ఆదివారం మూడో రోజు ఆట ముగిసే సమయానికి విండీస్ 49 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 173 పరుగులు చేసింది. అద్భుత ఇన్నింగ్స్ ఆడిన హోప్ 103 బంతుల్లో 8 ఫోర్లు, రెండు సిక్సర్లతో 66 పరుగులు చేసి క్రీజులో ఉన్నాడు. జాన్ కాంప్‌బెల్ 145 బంతుల్లో 9 బౌండరీలు, రెండు సిక్స్‌లతో 87 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఇద్దరు ఇప్పటికే మూడో వికెట్‌కు అజేయంగా 138 పరుగులు జోడించారు. కాగా, ఈ మ్యాచ్‌లో ఇన్నింగ్స్ ఓటమిని తప్పించుకోవాలంటే విండీస్ మరో 97 పరుగులు చేయాలి. కుల్దీప్ మ్యాజిక్.. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 140/4తో తొలి ఇన్నింగ్స్ తిరిగి చేపట్టిన విండీస్‌కు ఆరంభంలోనే కష్టాలు మొదలయ్యాయి. భారత బౌలర్ కుల్దీప్ యాదవ్ అసాధారణ బౌలింగ్‌తో చెలరేగి పోయాడు. షాయ్ హోప్ ఐదు ఫోర్లతో 36 పరుగులు చేసి కుల్దీప్ వేసిన అద్భుత బంతికి క్లీన్ బౌల్డ్ అయ్యాడు. కొద్ది సేపటికే వికెట్ కీపర్ టెవిన్ ఇమ్లాచ్ (21) కూడా ఔటయ్యాడు. అతన్ని కూడా కుల్దీప్ ఔట్ చేశాడు. అంతేగాక జస్టిన్ గ్రీవ్స్ (17)ను కూడా కుల్దీప్ వెనక్కి పంపాడు. ఖారి పిరె (23)ను బుమ్రా బౌల్డ్ చేయగా, వారికన్ (1)ను సిరాజ్ క్లీన్ బౌల్డ్ చేశాడు. ఇక కీలక ఇన్నింగ్స్ ఆడిన అండర్సన్ ఫిలిప్ 93 బంతుల్లో 24 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. జైడెన్ సీల్స్ (13)ను కుల్దీప్ ఔట్ చేయడంతో విండీస్ తొలి ఇన్నింగ్స్ 81.5 ఓవర్లలో 248 పరుగుల వద్ద ముగిసింది. భారత బౌలర్లలో కుల్దీప్ ఐదు, జడేజా మూడు, సిరాజ్, బుమ్రా ఒక్కో వికెట్‌ను పడగొట్టారు. కాగా, భారత్ తొలి ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్ల నష్టానికి 518 పరుగులు చేసి డిక్లేర్డ్ చేసిన సంగతి తెలిసిందే.



## రోజుకు 17 కోట్ల సైబర్ దాడులు




ముంబై: దేశీయ స్టాక్ ఎక్స్ఛేంజీలపైనా సైబర్ కేటుగాళ్లు కన్నేశారు. తమ డేటా బ్యాంకుల్లోకి జొరబడి కీలక సమాచారం తస్కరించేందుకు లేదా తమ కార్యకలాపాలను స్తంభింప చేసేందుకు సైబర్ కేటుగాళ్లు రోజుకు 15 కోట్ల నుంచి 17 కోట్ల సార్లు దాడులు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్టు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ (ఎన్ఎసఈ) అధికారులు చెప్పారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో అయితే ఈ రోజువారీ దాడుల సంఖ్య 40 కోట్లకు చేరింది. అత్యాధునిక సాఫ్ట్‌వేర్, యంత్రాలు, సుశిక్షుతులైన సైబర్ నిపుణులతో ఈ దాడులను సమర్ధవంతంగా తిప్పికొడుతున్నట్టు తెలిపారు. సైబర్ దాడులను ఎదుర్కొనేందుకు తమ సైబర్ యోధులు 24 గంటలూ అప్రమత్తంగా ఉన్నట్టు వారు చెప్పారు.

## ఐదేళ్లలో 30 శాతం మహిళా ఉద్యోగులు




న్యూఢిల్లీ: రాబోయే ఐదేళ్లలో మహిళా ఉద్యోగుల సంఖ్యను 30 శాతానికి పెంచుకోవాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) బావిస్తోంది. ఇందుకు అనుగుణంగా లింగ వైవిధ్యాన్ని పెంచే వ్యూహాన్ని రూపొందించింది. తమ బ్యాంకులో ఫ్రంట్‌లైన్ సిబ్బందిని చూసినట్టయితే వారిలో మహిళలు 33% ఉన్నారని, మొత్తం సిబ్బందిని చూస్తే మాత్రం 27% మాత్రమే ఉన్నారని, లింగ వైవిధ్యాన్ని మరింత మెరుగుపరచాలనుకుంటున్నామని ఎస్‌బీఐ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ (హెచ్ఆర్), చీఫ్ డెవల్‌పమెంట్ ఆఫీసర్ కిశోర్ కుమార్ పోలుదాసు చెప్పారు. పురుష, మహిళా ఉద్యోగుల శాతం లో ఈ వ్యత్యాసాన్ని తొలగించి మధ్యకాలికంగా 30% మహిళా సిబ్బంది లక్ష్యం చేరాలన్నది తమ ధ్యేయమని ఆయన తెలిపారు. ఎస్‌బీఐలో ప్రస్తుతం 2.4 లక్షల మంది ఉద్యోగులున్నారు. బ్యాంకింగ్ రంగంలోనే కాకుండా దేశంలోని ఏ ఇతర సంస్థలో అయినా గరిష్ఠ ఉద్యోగుల సంఖ్య ఇదే. మహిళా ఉద్యోగుల సౌకర్యం కోసం తమ బ్యాంక్ క్రెష్ (శిశు రక్షణ కేంద్రం) అలవెన్స్, ఫ్యామిలీ కనెక్ట్ కార్యక్రమం, మాతృత్వ సెలవుల అనంతరం తిరిగి విధుల్లో చేరే మహిళలకు శిక్షణ, సిక్ లీవ్ పెంపు వంటి పలు సౌకర్యాలు కల్పిస్తున్నదని ఆయన వెల్లడించారు. మహిళలు తమ పూర్తి సామర్థ్యాలు వినియోగంలోకి తెచ్చేందుకు వీలుగా వారికి సంపూర్ణ సురక్షిత, సమ్మిళిత వాతావరణం కల్పిస్తున్నట్టు తెలిపారు. ఎస్‌బీఐలో పూర్తిగా మహిళలే నిర్వహిస్తున్న బ్రాంచీల సంఖ్య 340కి పైగా ఉండడమే మహిళల పట్ల తమ చిత్తశుద్ధికి నిదర్శనమని కిశోర్ అన్నారు.

విశాఖ: ఐసిసి మహిళ వన్డే ప్రపంచకప్‌లో భాగంగా విశాఖలోని ఎసిఐ-విడిసిఎ క్రికెట్ స్టేడియం వేదికగా ఆస్ట్రేలియాతో టీం ఇండియా తలపడుతోంది. ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. దీంతో తొలుత బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఓపెనర్లు స్మృతి మంధన, ప్రతీక రావల్‌లు శుభారంభం అందించారు. తొలి వికెట్‌కి 155 పరుగులు జోడించారు. ఈ క్రమంలో ఇరువురు ఓపెనర్లు హాఫ్ సెంచరీలు సాధించారు. అంతేకాక.. స్మృతి ఈ మ్యాచ్‌లో వన్డేల్లో ఐదు వేల పరుగుల మైలురాయిని కూడా చేరుకుంది. అంతేకాక.. ఒక క్యాలెండర్ ఇయర్‌లో 1000 పరుగులు పూర్తి చేసిన తొలి మహిళ క్రికెటర్‌గా రికార్డుల్లోకెక్కింది. అయితే సోఫీ మోలినెక్స్ వేసిన 24వ ఓవర్ మూడో బంతికి స్మృతి (80) క్యాచ్ ఔట్ రూపంలో వెనుదిరిగింది. దీంతో 29 ఓవర్లు ముగిసేసరికి భారత్ 1 వికెట్ నష్టానికి 183 పరుగులు చేసింది. క్రీజ్‌లో ప్రతీక (73), హర్లీన్ (14) ఉన్నారు.




**అరుదైన రికార్డులు సాధించిన స్మృతి..**



## శతక్కొట్టిన సీవీ ఆనంద్

హైదరాబాద్: హెచ్‌సీఏ 'సి' డివిజన్ వన్డే లీగ్ చాంపియన్‌షిప్‌లో రాష్ట్ర హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సీవీ ఆనంద్ అజేయ శతకం (111) సాధించారు. ఆదివారం బేగంపేటలో హెచ్‌పీఎస జట్టుతో తలపడిన సికింద్రాబాద్ క్లబ్ 81 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన సికింద్రాబాద్ క్లబ్, సీవీ ఆనంద్ సుడిగాలి ఇన్నింగ్స్‌తో (89 బంతుల్లో 111 పరుగులు) 35 ఓవర్లకు కుదించిన మ్యాచ్‌లో 5 వికెట్ల నష్టానికి 222 పరుగులు చేసింది. ఛేదనలో హెచ్‌పీఎస జట్టు 35 ఓవర్లలో 142/9 చేసి ఓటమి పాలైంది.

## భారత్ పై ఆస్ట్రేలియా

# రికార్డు విజయం

విశాఖపట్నం: మహిళల వన్డే ప్రపంచకప్‌లో భాగంగా ఆదివారం విశాఖపట్నం వేదికగా ఆతిథ్య భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 3 వికెట్ల తేడాతో రికార్డు విజయాన్ని నమోదు చేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా 48.5 ఓవర్లలో 330 పరుగుల భారీ స్కోరుకు ఆలౌటైంది. తర్వాత క్లిష్టమైన లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియా మహిళా టీమ్ మరో ఓవర్ మిగిలివుండగానే ఏడు వికెట్లు కోల్పోయి విజయాన్ని అందుకుంది. ఈ టోర్నీలో ఆస్ట్రేలియాకు ఇది మూడో విజయం కావడం విశేషం. ఇక టీమిండియా వరుసగా రెండో ఓటమిని చవిచూసింది. ఛేదనకు దిగిన ఆస్ట్రేలియాకు ఓపెనర్లు అలీసా హీలీ, లిఛ్‌పిల్డ్‌లు శుభారంభం అందించారు. లిచ్‌ఫిల్డ్ ఆరు ఫోర్లు, సిక్స్‌తో 40 పరుగులు చేసింది. అష్లే గార్డ్‌నర్ (45), ఎలిసె పేరి 47 (నాటౌట్) అద్భుత బ్యాటింగ్‌ను కనబరిచారు. ఇక కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడిన హీలీ 107 బంతుల్లోనే 21 ఫోర్లు, 3 సిక్సర్లతో 142 పరుగులు చేసింది. దీంతో ఆస్ట్రేలియా అలవోక విజయం సాధించింది. అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన భారత్‌కు ఓపెనర్లు ప్రతీక రావల్ (75), స్మృతి మంధాన (80) అండగా నిలిచారు.



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక









# కాటాలన్ మూవీ.. పవర్‌ఫుల్ లుక్‌లో హీరో

అంటోని వర్గీస్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ థ్రిల్లర్ "కాటాలన్". క్యూబ్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై షరీఫ్ మహమ్మద్ నిర్మిస్తున్న ఈ మూవీ నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలైంది. ఇందులో హీరో మాస్ అవతార్‌లో కనిపిస్తున్నాడు. మంటల చుట్టూ సిగరెట్‌తో, కళ్లలో జ్వాలలతో కనిపిస్తున్న అతని లుక్ అదిరిపోయింది. రక్తంతో తడిసిన ముఖం, చేతులు యాక్షన్ ఇన్‌టెన్సిటీని సూచిస్తున్నాయి. పాన్-ఇండియా బ్లాక్‌బస్టర్ "మార్కో" తర్వాత, క్యూబ్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ నుంచి వస్తున్న సినిమా కావడంతో కాటాలన్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. అందుకు తగ్గట్లుగానే పాన్-ఇండియా కాన్సెప్ట్‌గా భారీ స్థాయిలో నిర్మిస్తునారు. పాల్ జార్జ్ దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. థాయ్‌లాండ్ యాక్షన్ సన్నివేశాలను ప్రపంచ ప్రఖ్యాత ఒంగ్-బాక్ సిరీస్ యాక్షన్ డైరెక్టర్ కెచా ఖాంఫఖ్డీ తన టీమ్‌తో కలిసి రూపొందించారు. అదే సిరీస్‌లో నటించిన పాంగ్ కూడా ఈ సినిమాలో కనిపించనుంది. ఈ మూవీకి అజనీష్ లోకనాథ్ మ్యూజిక్ అందిస్తున్నారు. కాటాలన్ లో తెలుగు నటుడు సునీల్, కబీర్ దుహాన్ సింగ్, రాపర్ బేబీ జీన్, రాజ్ తిరందాసు (పుష్ప ఫేమ్), బాలీవుడ్ నటుడు పార్థ్ తివారి (కిల్ ఫేమ్), అలాగే మలయాళ సినీ నటులు జగదీష్, సిద్ధిక్, వ్లాగర్-సింగర్ హనాన్ షా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. కథ, స్క్రీన్‌ప్లేలను జోబీ వర్గీస్, పాల్ జార్జ్, జెరో జేకబ్ సంయుక్తంగా రాశారు. ఈ మూవీ మలయాళం, తమిళం, తెలుగు, కన్నడ, హిందీ భాషల్లో గ్రాండ్ రిలీజ్ కానుంది.

# అదిపోయే లుక్‌లో జాన్వీ!


అందాల ముద్దుగుమ్మ జాన్వీ కపూర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ బ్యూటీ తాజాగా పింక్ లెహెంగాలో తన అందాలతో గత్తర లేపుతుంది. తన అందాన్ని చున్నీ చాటున దాచి, కొంటె చూపుతో, ప్రతి ఒక్కరి మనసు దోచేస్తుంది. మరి మీరు కూడా ఈ ఫొటోస్ పై ఓ లుక్ వేయండి. బాలీవుడ్ చిన్నది అతిలోక సుందరి గారాల పట్టీ జాన్వీ కపూర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. తన అందంతో ఎంతో మంది మదిని దోచుకున్న ఈ ముద్దుగుమ్మ ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ తన క్యూట్ అండ్ బ్యూటిఫుల్ ఫొటోస్ షేర్ చేస్తుంటుంది. జాన్వీ కపూర్ ధడక్ సినిమాతో హీరోయిన్‌గా బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. మొదటి సినిమాతో ఈ ముద్దుగుమ్మ తన నటనతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. ఈ మూవీతో ఈ అమ్మడుకు మంచి క్రేజ్ రావడంతో వరసగా ఆఫర్స్ క్యూ కట్టాయి. తక్కువ సమయంలోనే క్రేజీ హీరోయిన్‌గా గుర్తింపు సంపాదించుకుంది. ఇక జాన్వీ కపూర్ జూనియర్ ఎన్టీఆర్ సరసన దేవర సినిమాలో నటించిన విషయం తెలిసిందే. ఈ మూవీతో ఈ బ్యూటీ తెలుగు చిత్రపరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీతో తెలుగులో మొదటి బ్లాక్ బస్టర్ తన ఖాతాలో వేసుకుంది. ఇక సినిమా తర్వాత జాన్వీకి లక్కు కలిసి వచ్చిందనే చెప్పాలి. ఎందుకంటే, ఈ మూవీ తర్వాత వరసగా ఆఫర్స్ క్యూ కట్టడంతో, ప్రస్తుతం ఈ బ్యూటీ వరస సినిమాలతో ఫుల్ బిజీ అయిపోయింది. టాలీవుడ్ టు బాలీవుడ్ వరసగా సినిమాలు చేస్తూ ఫుల్ జోష్‌లో ఉంది. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ రామ్ చరణ్ సరనస ఓ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ, తాజాగా లేత గులాబీ రంగు లెహెంగాలో తన అంద చందాలతో మాయ చేస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ ఈ బ్యూటీ తన ఇన్ స్టాలో పోస్ట్ చేయడంతో అవి నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

# వేణు యెల్దండి 'ఎల్లమ్మ' ప్రాజెక్ట్ నుండి నితిన్ ఔట్.. మరో హీరోతో హిట్ కొట్టే ప్లాన్..!



డైరెక్టర్‌గా వేణు యెల్దండికి భారీ పేరు తీసుకొచ్చిన చిత్రం బలగం. ఆ సూపర్ హిట్ మూవీ తర్వాత ఆయన తెరకెక్కించబోయే కొత్త సినిమా 'ఎల్లమ్మ' పై గత కొంత కాలంగా టాలీవుడ్‌లో భారీ క్రేజ్ నెలకొంది. అయితే ఇప్పటివరకు ఈ ప్రాజెక్ట్ అధికారికంగా సెట్స్‌పైకి వెళ్లకపోవడం, హీరోయిన్, హీరో ఎంపికపై ఊహాగానాలు చక్కర్లు కొట్టడం మరింత ఆసక్తిని పెంచుతోంది. ఈ చిత్రాన్ని టాలీవుడ్ టాప్ ప్రొడ్యూసర్ దిల్ రాజు నిర్మించనున్నారు. మొదట్లో 'ఎల్లమ్మ' సినిమాలో యంగ్ హీరో నితిన్ హీరోగా నటించనున్నారని ప్రచారం జరిగింది. దిల్ రాజు స్వయంగా ఒక కార్యక్రమంలో ఇది వెల్లడించారు. అంతేకాదు, నితిన్ నటించిన 'తమ్ముడు' సినిమా రిలీజ్ అయిన తర్వాతే ఈ ప్రాజెక్ట్ మొదలవుతుందని ప్రకటించారు. అయితే ఇటీవల నితిన్ ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నట్టు వార్తలు వెలువడ్డాయి. దీంతో 'ఎల్లమ్మ' లో హీరోగా మరొకరిని తీసుకునే ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయని టాక్.

నితిన్ స్థానంలో మొదటగా శర్వానంద్ పేరు వినిపించింది. కథ వినిపించగా ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని కూడా ప్రచారం జరిగింది. కానీ తాజాగా సోషల్ మీడియాలో కొత్త పేరు హల్‌చల్ చేస్తోంది. అది ఎవరో కాదు ఇటీవల 'కిష్కింధపురి' సినిమాతో మళ్లీ ఫామ్‌లోకి వచ్చిన బెల్లంకొండ సాయి శ్రీనివాస్. ఇప్పటికే నిర్మాతలు బెల్లంకొండతో చర్చలు జరుపుతున్నట్టు ఇండస్ట్రీ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. 'ఎల్లమ్మ' ప్రాజెక్ట్ బెల్లంకొండ కాంపౌండ్ లోకి వెళ్లిందన్న వార్తలు వైరల్‌గా మారాయి. మేకర్స్ త్వరలో అధికారిక ప్రకటన చేయనున్నట్టు కూడా సమాచారం. వేణు యెల్దండికి దిల్ రాజు బలమైన సపోర్ట్ అందిస్తున్న నేపథ్యంలో, ఈ ప్రాజెక్ట్‌ను శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై తెరకెక్కించనున్నారని సమాచారం. అన్నీ అనుకున్నట్లే జరిగితే, వచ్చే కొన్ని వారాల్లోనే ఎల్లమ్మ మూవీకి సంబంధించిన అఫీషియల్ అనౌన్స్మెంట్ వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం బెల్లంకొండ సాయి శ్రీనివాస్, 'టైసన్ నాయుడు' అనే మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్నారు. డిసెంబర్‌లో ఈ సినిమా విడుదలకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఇటీవలే 'కిష్కింధపురి' హిట్ తర్వాత ఆయనకి మళ్లీ క్రేజ్ పెరిగింది. ఇప్పుడు 'ఎల్లమ్మ' లాంటి ఎమోషనల్ కంటెంట్ ఉన్న సినిమాలో ఆయన భాగం కావడం టాలీవుడ్‌లో హాట్ టాపిక్ అయింది. మొత్తానికి 'ఎల్లమ్మ' ప్రాజెక్ట్ ఎవరితో సెట్స్‌పైకి వెళ్తుందనేది అధికారిక ప్రకటన వచ్చేంతవరకూ వేచి చూడక తప్పదు



# చరణ్ పెద్ది.. డేరింగ్ సీన్ లీక్!

మెగా హీరో రామ్ చరణ్ నటిస్తోన్న స్పోర్ట్స్ డ్రామా పెద్ది. ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సనా దర్శకత్వం వహిస్తోన్న ఈ చిత్రంపై మెగా ఫ్యాన్స్‌లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రం చెర్రీ సరసన బాలీవుడ్ భామ, దేవర బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా మెప్పించనుంది. ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. అయితే ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ పుణెలో జరుగుతోంది. ఈ షెడ్యూల్‌లో ఓ బ్యూటీఫుల్ సాంగ్‌ను తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ సాంగ్ షూటింగ్‌కు సంబంధించిన ఓ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. పర్వత ప్రాంతంలో రామ్ చరణ్ స్టెప్పులు వేస్తోన్న వీడియో సోషల్ మీడియాలో లీక్ అయింది. చెర్రీ ఓ రాయిపై నిలబడి డ్యాన్స్ చేయడంపై డేరింగ్ అంటూ కామెంట్స్ పెడుతున్నారు. రామ్ చరణ్ డేరింగ్ డ్యాన్స్ అంటూ సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు. అయితే సాంగ్ షూట్ సీన్ లీక్ కావడం టాలీవుడ్‌లో ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఈ పాటకు ఏఆర్ రెహమాన్ సంగీతమందిస్తుండగా.. జానీ మాస్టర్ కొరియోగ్రాఫర్‌గా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే ఈ పాట విజువల్ ట్రీట్‌గా ఉంటుందని చిత్రబృందం పేర్కొన్న సంగతి తెలిసిందే. అందుకే పర్వత ప్రాంతాల్లోనే షూటింగ్ జరుగుతున్నట్లు తెలుస్తోంది. దాదాపు 60 శాతం షూటింగ్ పూర్తయిన ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 27న విడుదల కానుంది.

# సిద్ధు జొన్నలగడ్డ తెలుసు కదా ట్రైలర్.. రిలీజ్‌లో ట్విస్ట్!

టిల్లు హీరో సిద్ధు జొన్నలగడ్డ నటించిన తాజా చిత్రం తెలుసు కదా ఈ సినిమాతో కాస్ట్యూమ్ డిజైనర్ నీరజ కోన డైరెక్టర్‌గా ఎంట్రీ ఇస్తున్నారు. ఈ మూవీలో రాశీఖన్నా, శ్రీనిధి శెట్టి హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తయిన ఈ చిత్రం దీపావళి కానుకగా థియేటర్లలో సందడి చేయనుంది. రిలీజ్ తేదీ దగ్గర పడడంతో ప్రమోషన్లతో బిజీగా ఉన్నారు మేకర్స్. ఈ నేపథ్యంలోనే ట్రైలర్ రిలీజ్ చేసేందుకు రెడీ అయిపోయారు. ఈనెల 12 వైజాగ్ ఈవెంట్‌లో విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. కానీ ఊహించని విధంగా ట్రైలర్ రిలీజ్ తేదీపై బిగ్ ట్విస్ట్ ఇచ్చారు. ఈ రోజు ట్రైలర్ రిలీజ్ చేయడం లేదని పోస్టర్ ద్వారా వెల్లడించారు. అక్టోబర్ 13న ఉదయం 11 గంటల 34 నిమిషాలకు ట్రైలర్ రిలీజ్ చేయనున్నట్లు ప్రకటించారు. దీంతో సిద్ధు ఫ్యాన్స్ కాస్తా డిస్సాపాయింట్ అవుతున్నారు. కాగా.. ఈ చిత్రం ఈ నెల 17న ప్రేక్షకుల ముందుకు రానుంది.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613